TGTEL/25/A0827

# ప్రజా దివాస్

తెలుగు దినపత్రిక

prajadivvs57@gmail.com

విలేఖరులు కావలెను

అసలైన అక్షర జ్ఞానాన్ని తెలియజేస్తూ... విలువలతో కూడిన జీవన శైలిలో ప్రేరణ కలిగించే విషయాలపై అవగాహన కలిగిస్తూ... ప్రజల సాధకబాధకాల్లో మమేకమై పరిష్కార మార్గాలపై ప్రేరణ కలిగించాలి అనుకుంటున్నారా..? బాధ్యతయుతమైన జర్నలిజంలో రాణించాలనుకుంటున్నారా...? అయితే రండి... అక్షరాన్ని అనుకున్న విధంగా రాద్దాం..

సెల్ : 9000281049

నియోజకవర్గ ఇంచార్జ్‌లు, జిల్లా స్టాఫర్‌లు మండల రిపోర్టల్‌లు కావలెను...

సంపుటి : 3 సంచిక : 248 | ఆదివారం 30-08-2026 | ఎడిటర్: ఎస్ ఎన్ మౌనిక | పేజీలు : 8 వెల 3 /-

## ప్రధాని పర్యటన.. తాష్కెంట్‌లో భారత జాతీయ జెండా రెపరెపలు

- ఉజ్బెకిస్తాన్, కిర్గిజ్‌స్తాన్‌లకు పర్యటన
- ఆగస్టు 29 నుంచి సెప్టెంబర్ 1 వరకు
- ఇరు దేశాలతో సంబంధాల బలోపేతమే లక్ష్యం





### తాష్కెంట్‌లో ఘన స్వాగతానికి ఏర్పాట్లు

మోదీ పర్యటన సందర్భంగా ఉజ్బెకిస్తాన్ రాజధాని తాష్కెంట్‌లో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. నగరంలోని ప్రముఖ భవనాలు, ప్రాంతాల్లో భారత్-ఉజ్బెకిస్తాన్ స్నేహానికి ప్రతీకగా భారత జాతీయ పతాకాన్ని ప్రదర్శించారు. ఓ భవనంపై భారీగా త్రివర్ణ పతాకాన్ని ప్రదర్శించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.



### ద్వైపాక్షిక బంధంపై దృష్టి

భారత్, ఉజ్బెకిస్తాన్ మధ్య రాజకీయ, ఆర్థిక, రక్షణ, వాణిజ్య, సాంకేతిక రంగాల్లో సహకారం కొనసాగుతోంది. ఈ సంబంధాలను మరింత విస్తరించే అంశాలపై ఇరు దేశాల నాయకులు చర్చించే అవకాశం ఉంది. వాణిజ్యం, పెట్టుబడులు, డిజిటల్ టెక్నాలజీ, ఇంధనం, ఆరోగ్యం, విద్య, రక్షణ సహకారం వంటి అంశాలు చర్చల్లో ప్రాధాన్యం పొందనున్నాయి.



### ఉజ్బెకిస్తాన్ తర్వాత కిర్గిజ్‌స్తాన్

ఉజ్బెకిస్తాన్ పర్యటన అనంతరం మోదీ కిర్గిజ్‌స్తాన్‌కు వెళ్లనున్నారు.



### మధ్య ఆసియాకు వ్యూహాత్మక ప్రాధాన్యం

మధ్య ఆసియా ప్రాంతం భారత్‌కు వాణిజ్యం, ఇంధన భద్రత, కనెక్టివిటీ, ఉగ్రవాద వ్యతిరేక సహకారం వంటి అంశాల్లో వ్యూహాత్మకంగా కీలకం.




- వాణిజ్యం: విస్తరణకు అవకాశాలు
- ఇంధన భద్రత: దిశగా ముందుకు
- కనెక్టివిటీ: కొత్త మార్గాలు

## సోనియా బుక్ వివాదంపై భాజపా

## అది ఆత్మకథనా.. కల్పిత గాథనా:

కాంగ్రెస్ పార్టీ అగ్రనేత సోనియా గాంధీ ఆత్మకథ 'బిలాంగింగ్: ఎ జర్నీ ఆఫ్ లవ్' పుస్తకాన్ని భారత్‌లో తాము ప్రచురించడం లేదని పెంగ్విన్ సంస్థ ప్రకటించడం రాజకీయంగా వివాదాస్పదమైంది. ప్రచురణ సంస్థ మోదీ ప్రభుత్వ ఒత్తిడికి లొంగిపోయిందని కాంగ్రెస్ ఆరోపించగా.. పుస్తకంలోని కంటెంట్‌పై భాజపా ప్రశ్నలు లేవనెత్తింది.




2లో

## వరదల్లో కొట్టుకొచ్చిన 'లాకర్'..

### రూ.లక్షలు లూటీ చేసిన స్థానికులు!

నేపాల్‌లో ఆకస్మిక వరదలు సృష్టించిన విలయం తీరని నష్టాన్ని మిగిల్చింది. గ్రామాలకు గ్రామాలు కొట్టుకుపోవడంతో ప్రాణ, ఆస్తి నష్టం భారీగానే నమోదవుతోంది. విపత్తు వేళ బాధితులను ఆదుకునేందుకు ప్రభుత్వం విరాళాలు సేకరిస్తున్న క్రమంలోనే ఓ ఘటన చోటుచేసుకుంది. వరదల్లో ఓ బ్యాంకు లాకర్ కొట్టుకురాగా.. దాన్ని పగలగొట్టిన కొందరు వ్యక్తులు అందులో ఉన్న నగదును దోచుకెళ్లారు.

పేజి 2లో ▶



## విజయవాడలో మహిళపై సామూహిక అత్యాచారం?

- ఒంటరిగా ఉంటున్న మహిళపై దాడి
- ఐదుగురు యువకులపై ఆరోపణలు
- మద్యం మత్తులో ఘటన జరిగినట్లు సమాచారం
- స్పందించకపోవడంతో ఆసుపత్రికి తరలింపు
- బాధితురాలి ఫిర్యాదుతో కేసు నమోదు
- మహిళ స్టేట్‌మెంట్ రికార్డు చేసిన పోలీసులు
- నిందితులను అదుపులోకి తీసుకుని విచారణ
- ఘటనపై పోలీసులు దర్యాప్తు కొనసాగింపు



విజయవాడ: విజయవాడ నగరంలోని వాంబే కాలనీలో ఒంటరిగా ఉంటున్న మహిళపై ఐదుగురు యువకులు సామూహిక అత్యాచారానికి పాల్పడ్డ ఘటన ఆలస్యంగా వెలుగుచూసింది. బాధిత మహిళ ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. స్థానికుల కథనం ప్రకారం.. వాంబే కాలనీలోని ఓ అపార్ట్‌మెంట్‌లో ఓ మహిళ ఒంటరిగా నివాసం ఉంటున్నారు. ఈ క్రమంలో ఆదివారం అర్ధరాత్రి స్థానికంగా జులాయిగా తిరిగే ఐదుగురు యువకులు మద్యం మత్తులో ఆమెపై అఘాయిత్యానికి పాల్పడ్డారు. సోమవారం ఉదయం మహిళా ఎంతసేపటికీ స్పందించకపోవడంతో చుట్టుపక్కల వారు ఆమెను ఆటోలో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అనంతరం నున్న పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించడంతో పోలీసులు ఆమె స్టేట్‌మెంట్‌ను రికార్డు చేశారు. అనంతరం నిందితులను అదుపులో తీసుకుని విచారిస్తున్నట్లు నున్న గ్రామీణ పోలీస్ స్టేషన్ సీఐ తెలిపారు

# తెలంగాణ ఉద్యమకారుల రుణం తీర్చుకోవడం ప్రభుత్వ బాధ్యత: రేవంత్

## ఉద్యమకారుల గుర్తింపుపై కమిటీ భేటీ

- సీఎంకు నివేదిక అందజేత
- గుర్తింపు ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశం
- ప్రత్యేక వెబ్‌సైట్ ఏర్పాటు
- డిజిటల్ దరఖాస్తుల స్వీకరణ
- 250 గజాల స్థలంపై సానుకూలత
- పింఛన్ అందించేందుకు సుముఖత
- హెల్త్‌కార్డుల జారీకి సానుకూలత
- ఉచిత బస్సు ప్రయాణం కల్పించే యోచన

హైదరాబాద్: తెలంగాణ ఉద్యమకారుల రుణం తీర్చుకోవడం ప్రభుత్వ బాధ్యత అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ముఖ్యమంత్రితో తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు కమిటీ భేటీ అయింది. కమిటీ సభ్యులు కేశవరావు, కోదండరామ్, రాములునాయక్, మోతె శోభన్‌రెడ్డి ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జేఏసీలతో జరిపిన సంప్రదింపుల వివరాలతో కూడిన నివేదికను సీఎంకు అందజేశారు. ఉద్యమకారుల గుర్తింపు కసరత్తును జాప్యం లేకుండా పూర్తి చేయాలని సీఎం వారికి సూచించారు. ప్రత్యేక వెబ్‌సైట్ ఏర్పాటు చేసి డిజిటల్ దరఖాస్తులు స్వీకరించాలన్నారు. ఉద్యమకారులకు 250 గజాల స్థలం ఇచ్చేందుకు, పింఛన్, హెల్త్‌కార్డులు, ఉచిత బస్సు ప్రయాణం కల్పించేందుకు ముఖ్యమంత్రి సానుకూలంగా ఉన్నట్లు కమిటీ



## ఏపీలో పాల సేకరణ ధర పెంచిన విజయ డెయిరీ



విజయవాడ (చిట్టినగర్): పాడి రైతులకు విజయ డెయిరీ శుభవార్త అందించింది. పాల సేకరణ ధర పెంచుతున్నట్లు ప్రకటించింది. పాడి రైతుల నుంచి సేకరించే పాలకు లీటరుకు రూ.3 చొప్పున పెంచుతున్నట్లు తెలిపింది. ప్రస్తుతం ఉన్న ధర రూ.85ను రూ.88కి పెంచుతున్నట్లు ఎండీ ఈశ్వరరావు తెలిపారు. సెప్టెంబర్ 1 నుంచి ఈ ధరలు అమల్లోకి రానున్నట్లు ఆయన పేర్కొన్నారు.

## ఏపీ వాణిజ్య పన్నుల శాఖలో ముగ్గురు అధికారుల డిస్మిస్




అమరావతి: ఏపీ వాణిజ్య పన్నుల శాఖలో సంచలనం చోటుచేసుకుంది. అవినీతి ఆరోపణలు రుజువుకావడంతో అప్పటి డిప్యూటీ అసిస్టెంట్ కమిషనర్ (స్టేట్ టాక్స్) కె.సంధ్య, జీఎస్టీ అధికారి బి.మెహర్ కుమార్, సీనియర్ అసిస్టెంట్ కేవీ చలపతిని సర్వీసు నుంచి డిస్మిస్ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

## 'సర్' నోటీసుల ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలి: సీఈవో

హైదరాబాద్: ఎస్ఐఆర్‌లో నోటీసుల ప్రక్రియను పకడ్బందీగా, ఎలాంటి లోటుపాట్లు లేకుండా నిర్వహించాలని కలెక్టర్లను రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్‌రెడ్డి ఆదేశించారు. బీఎల్వోలు ఓటర్లకు నోటీసులు వ్యక్తిగతంగా ఇవ్వాలని సీఈవో స్పష్టం చేశారు. రెండు రోజుల ముందు విచారణ ప్రాంతం, తేదీ, సమయం ఓటర్లకు తెలపాలన్నారు.

పేజి 2లో ▶




## కౌశిక్‌రెడ్డిపై అభియోగాలు వెనక్కి తీసుకోవాలి: బీఆర్ఎస్



- కౌశిక్‌రెడ్డిపై అభియోగాలు తొలగించాలి
- వివరణకు అవకాశం ఇవ్వాలని బీఆర్ఎస్ డిమాండ్
- వీడియోలో సైగలు మాత్రమే ఉన్నాయని వెల్లడి
- ఇతర సభ్యుల వ్యాఖ్యలనూ పరిగణనలోకి తీసుకోవాలి
- సభా హుందాతనం పాటించాలని కాంగ్రెస్ సూచన

2లో

## సెప్టెంబర్ 6న చలో హైదరాబాద్: ఉద్యోగుల జేఏసీ

- పెండింగ్ పీఆర్సీ విడుదల చేయాలి
- డీఏలు వెంటనే ఇవ్వాలి
- సీపీఎస్ రద్దు చేయాలి
- ఓపీఎస్ అమలు చేయాలి
- సెప్టెంబర్ 1న సీపీఎస్ విద్రోహ దినం
- నల్ల బ్యాడ్జీలతో నిరసనలు
- ప్రభుత్వ కార్యాలయాల ముందు ఆందోళనలు
- సెప్టెంబర్ 6న చలో హైదరాబాద్
- ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో సంకల్ప సభ
- ఉద్యమ కార్యాచరణపై జేఏసీ నిర్ణయం



హైదరాబాద్: తెలంగాణ ఉద్యోగుల జేఏసీ మరోసారి ఉద్యమ బాట పట్టింది. పెండింగ్‌లో ఉన్న పీఆర్సీ, డీఏలను వెంటనే విడుదల చేయడంతోపాటు.. సీపీఎస్‌ను రద్దు చేసి ఓపీఎస్‌ను అమలు చేయాలని డిమాండ్ చేసింది. సెప్టెంబర్ ఒకటిన సీపీఎస్ విద్రోహ దినం, సెప్టెంబర్ 6న చలో హైదరాబాద్ చేపడుతున్నట్లు తెలిపింది. ఇందుకోసం కార్యాచరణ సిద్ధం చేసింది. హైదరాబాద్‌లో జేఏసీ భాగస్వామ్య సంఘాలతో సమావేశమైన జేఏసీ ఛైర్మన్ వి.లచ్చిరెడ్డి, సెక్రటరీ జనరల్ వొడ్నాల రాజశేఖర్.. ఉద్యోగుల సమస్యలు, పెండింగ్ డిమాండ్లు, భవిష్యత్ కార్యాచరణపై విస్తృతంగా చర్చించి పలు నిర్ణయాలు తీసుకున్నారు. సెప్టెంబర్ ఒకటో తేదీని సీపీఎస్ విద్రోహ దినంగా పాటించాలని జేఏసీ నిర్ణయించింది.

పేజి 2లో ▶

## కూటమిది నాటే సంస్కృతి

- భూమాత పరిరక్షణ అందరి కర్తవ్యం
- అరణ్యారామంలో రావి--వేప మొక్కలు నాటిన నాగబాబు
- పర్యావరణంలో భారత్ ప్రపంచానికే ఆదర్శం
- రూ.24 కోట్లతో అరణ్యారామం నిర్మాణం



మంగళగిరి, ఆగష్టు 29 : హరిత ఆంధ్రప్రదేశ్ లక్ష్య సాధనలో భాగంగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని ఏపీ గ్రీన్ ఎగ్జిక్యూటివ్ కమిటీ ఛైర్మన్ కొణిదెల నాగబాబు పిలుపునిచ్చారు.

పేజి 2లో ▶

ప్రజా దివాన్ తెలుగు దినపత్రిక TGTEL/25/A0827 30-08-2026

# సంపాదకీయం

## 'తెలుగు తక్కువ' తరానికి దారేది?




ఏడాదికి రెండుసార్లు.. ఇంకా కచ్చితంగా చెప్పాలంటే ఆర్నెల్లకోసారి మనకు తెలుగు భాష గుర్తొస్తుంది. ఫిబ్రవరి 21న అంతర్జాతీయ మాతృభాషాదినోత్సవం, ఇంకో ఆర్నెల్లకు ఆగస్టు 29న తెలుగు భాషాదినోత్సవం సందర్భంగా భాష గురించి మాట్లాడుకుంటాం. తెలంగాణ ఏర్పడిన తరువాత సెప్టెంబర్ 9ని తెలంగాణ భాషా దినోత్సవంగా పాటిస్తున్నారు. ఏమైనా, భాష గురించి ఈ రోజుల్లో చర్చించుకోవటానికైనా ఈ 'దినోత్సవాలు' పనికొస్తున్నాయి. తెలుగు భాషకు ఇంగ్లీష్ వల్ల పెనుప్రమాదం వచ్చిందని ఈ సందర్భంగా ఉపన్యాసాలు ఇవ్వటం, అందులో మీడియా భాష మీద నాలుగు రాళ్ళేసి వెళ్ళటం క్రమం తప్పకుండా జరుగుతోంది.

వాడుక భాషలో ఇంగ్లీష్ మాటలు ఎక్కువగా వస్తున్నాయనే విమర్శ ఉన్నమాట నిజం. ఇంగ్లీష్ మీడియం చదువులు ఒకవైపు, మీడియాలో అనవసరపు ఇంగ్లీష్ మాటల వాడకం ఇంకోవైపు ఈ పరిస్థితిని మరింత దిగజారుస్తూ వస్తున్నాయి. అయితే, సంస్కృతం వాడకం సంగతేంటి? 'జనని సంస్కృతంబు ఎల్ల భాషలకు' అనే మాట నిజమే అయినా, ఇంకా ఎంత కాలం అదే సంస్కృతంతో తెలుగుకి దూరమవుదాం? 'వాడుక భాష' అనకుండా 'వ్యావహారిక భాష' అనటంలోనే మనకున్న సంస్కృత ప్రేమ అర్థమవుతోంది. ఏదైనా ఒక ఇంగ్లీష్ మాట వస్తే దాన్ని తెలుగులో చెప్పాలనుకున్నప్పుడు మనం సంస్కృతాన్ని ఆశ్రయిస్తున్నాం.

మీడియాలో ఇప్పటికీ అదే జరుగుతోంది. మొబైల్ ఫోన్‌ను చరవాణి అని, ఇంటర్నెట్‌ను అంతర్జాలం అని రాస్తున్నాయి. కేవలం ఇంగ్లీష్ వాడకూడదనే అభిప్రాయంతోనే ఇలాంటి అనువాదాలకు దిగుతున్నట్టు ఉంది తప్ప సామాన్యులకు అర్థం కావాలన్న అభిప్రాయం ఉన్నట్టు కనబడడం లేదు. పైగా, ఎక్కువమంది మెచ్చి ఆహ్వానించి వాడటం మొదలుపెట్టినప్పుడే ఇలాంటి మాటలకు సార్వజనీనత వస్తుంది. ఔటర్ రింగ్ రోడ్‌ను బాహ్య వలయ రహదారి అని అనువదించటం వల్ల ఒరిగేదేమీలేదు. ఇంకా వీలైతే 'చుట్టుదారి' లాంటి మాట అయితే జనం అర్థం చేసుకుంటారు.

సామాన్య జనం 'ఇళ్ళు కడతారు'. మీడియా వాళ్ళు మాత్రం 'గృహాలు నిర్మిస్తారు'. జనం కొత్త బట్టలు వేసుకుంటారు. కానీ మీడియా రాతల్లో మాత్రం 'నూతన వస్త్రాలు ధరిస్తారు'. అసలు ఏ మాత్రమూ ఆలోచించకుండానే మీడియాలో చాలా సందర్భాలలో 'నూతన' అని వాడుతున్నారు తప్ప జనం మాటల్లో వాడే 'కొత్త' జోలికి పోవటం లేదు. 'అనంతరం' బాగుంటుంది గాని తరువాత నచ్చదెందుకో? జనం 'ఒప్పుకుంటారు' గాని మీడియా వాళ్ళు మాత్రం 'అంగీకరిస్తారు'. 'పుట్టారు' బదులు 'జన్మించారు' అంటారు. 'వాడకం' బదులు వినియోగం అంటేనే తృప్తిగా ఉంటోంది. 'కోప్పడ్డారు' బదులు 'ఆగ్రహించారు' అని వాడాల్సిన అవసరం ఏమొచ్చింది? గెలిచారు అనటానికి బదులు విజయం సాధించారు అని, అమ్మకం బదులు విక్రయం అని, ఓడినవాళ్లను పరాజితులు అని, 'మెచ్చుకున్నారు' బదులు 'అభినందించారు' అని, ఎగతాళి బదులు అపహాస్యం అని, పుకార్లు బదులు వదంతులు అని రాయటం, చెప్పటం నిజం కాదా? మనం రాసేటప్పుడు ఆ మాట సామాన్య జనం వాడుతున్నదా, కాదా అనేది ఒక్క క్షణమైనా ఆలోచిస్తున్నామా?

తరచూ తెలుగుభాష గురించి ఆవేదన వెళ్లగక్కే ఒక ఆచార్యులవారు ఈ మధ్యనే తన అనుభవాన్ని పంచుకున్నారు. చాలా పెద్ద చికిత్సాలయానికి వెళ్ళి 'దంతవైద్యునితో కలిసేది ఉంది' అని అక్కడున్న మహిళతో అంటే ఆమె ఏగాదిగా చూసిందట. 'డెంటిస్ట్ అపాయింట్‌మెంట్ ఉంది' అన్నప్పుడు ఆమెకు అర్థమైందట. ఈ పరిస్థితికి తెలుగు వాళ్ళందరినీ సిగ్గుపడవలసిందిగా కోరతున్నారాయన. దంత వైద్యుడనే సంస్కృతం జోలికి పోకుండా, దుష్టసమాసమంటూ చాదస్తానికి పోకుండా 'పళ్ల డాక్టర్' అని అడిగి ఉంటే సరిపోయేది.

జనం నోళ్లలో నానే 'బడి'ని 'పాఠశాల' చేసి అదే రుద్దాలని చూడటం వల్ల చివరికి 'స్కూలు' స్థిరపడిపోయింది. 'పై చదువులకు' అని జనం మాట్లాడుకుంటూ ఉంటే మీడియా మాత్రం 'ఉన్నత విద్యాభ్యాసం కోసం' నుంచి దిగిరాలేదు. ఈలోగా 'హయ్యర్ స్టడీస్' అని మాట్లాడే తరం వచ్చేసింది. అతిగా ఇంగ్లీష్ వాడవద్దని చెప్పాలి తప్ప చీటికి మాటికి సంస్కృతాన్ని ఆశ్రయించటం తగ్గించుకోమని ఎవరైనా చెప్పినా సంస్కృత ప్రేమికులకు కోపమొస్తుంది. వందల ఏళ్లనాటి పరాయిభాష కంటే వేల ఏళ్ల నాటి మన సంస్కృతం మెరుగు అనేది వీళ్ళ సమాధానం.

ఒకప్పటి గ్రాంథికం నుంచి ఇప్పుడున్న స్థాయికి రావటానికి అవిశ్రాంత పోరాటం జరిపి, వ్యావహారిక భాషోద్యమాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్ళినవాడు గిడుగు రామమూర్తి. కొంతమంది పండితులు ఆయన వాదనతో ఏకీభవించి సరళ గ్రాంథికంలో రచనలు మొదలుపెట్టారు. ఆ తరువాత పత్రికలు కూడా అదే బాట పట్టాయి. తాపీ ధర్మారావు లాంటివాళ్లు చొరవతీసుకున్నారు. శిష్టవ్యావహారికంలో రాయటం మొదలుపెట్టారు. 'వారు పరమపదంబు జెందె' నుంచి 'వారు పరమపదించారు' దాకా తీసుకురాగలిగారు. ఆ తరువాత తరాల్లో మరింత సరళమై 'వారు చనిపోయారు' దాకా రావటం చూస్తున్నాం.

గిడుగు తరువాత కూడా వ్యావహారిక భాష మీద మరింత ఆలోచన జరిగింది. 1970లలో కూడా యూనివర్సిటీల పాఠ్యగ్రంథాలు గ్రాంథికంలోనే ఉండటం మీద చర్చ మొదలైంది. ప్రభుత్వ కార్యకలాపాలు, యూనివర్సిటీ పరీక్షలు, పరిశోధనాపత్రాలు శిష్టవ్యావహారికంలో అనుమతించాలంటూ 1971లో ఆంధ్రా యూనివర్సిటీ అకడమిక్ కౌన్సిల్‌లో ప్రవేశపెట్టిన తీర్మానం ఒక చరిత్రాత్మక ఘట్టం. దీనిమీద 11 మందితో ఏర్పాటైన కమిటీ ఐదు సమావేశాలు జరిపింది. ఆంధ్ర, వేంకటేశ్వర విశ్వవిద్యాలయాల పరిధిలోని ఎనిమిది మంది, ఉస్మానియా విశ్వవిద్యాలయ పరిధిలోని ఏడుగురు సాహిత్య, పాత్రికేయ ప్రముఖుల అభిప్రాయాలు సేకరించారు. ఆ విధంగా రూపొందించి ఇచ్చిన నివేదిక ఆధారంగా శిష్టవ్యావహారానికి ఆమోద ముద్ర పడి యాభై ఏళ్ళు గడిచాయి.

ఈ యాభై ఏళ్ళలో భాష వాడకంలో చాలా మార్పులొచ్చాయి. రచనల్లో, విద్యారంగంలో, మీడియాలో వచ్చిన మార్పులు చాలా ఉన్నాయి. అయితే, ఈ మార్పులు ఏ దిశగా వెళుతున్నాయన్నదే భాషా ప్రేమికుల ఆందోళన. తప్పులు ఎంచుకుంటూ బాధపడటం కంటే, ప్రవాహశీలమైన భాషను క్రమబద్ధం చేసి దిశానిర్దేశం చేయాలన్న ఆలోచన కూడా కొంతమంది మాటల్లో బైటపడుతోంది. ఇది వ్యక్తులతో వీలయ్యే పనికాదు. రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ తెలుగు ఆకాడెమీలు, తెలుగు విశ్వవిద్యాలయాలు, అధికార భాషా సంఘాలు, మీడియా అకాడెమీలు ఉన్నాయి. ప్రభుత్వాలు చొరవ తీసుకొని ఈ సంస్థల సారథ్యంలో కమిటీలు ఏర్పాటు చేయాల్సి ఉంది. తెలుగు భాష వాడకం తీరుతెన్నులను సమీక్షించి ఇప్పటి 'తెలుగు తక్కువ' తరానికి మార్గదర్శనం చేసేలా సూచనలివ్వాలి.

కృత్రిమ మేధస్సు (ఏఐ), యంత్ర అనువాదం, వాయిస్ అసిస్టెంట్లు, పాడ్‌కాస్ట్‌లు, ఓటీటీ వేదికలు, సోషల్ మీడియా, డిజిటల్ వార్తా వ్యవస్థల విస్తరణతో తెలుగు భాష వాడకం ఇంతకుముందెన్నడూ లేనంతగా పెరిగింది. అందువల్ల భవిష్యత్తులో చాలా మార్పులు వచ్చే అవకాశాలున్నాయి.

## 'సర్' నోటీసుల ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలి: సీఈవో

మొదటిపేజీ తరువాయి

నోటీసులకు వారం రోజుల్లో వివరణ ఇచ్చే గడువును కచ్చితంగా అమలు చేయాలని ఆదేశించారు. నోటీసుల జారీ, విచారణ, వివరణల నమోదు ప్రక్రియలపై జిల్లాల కలెక్టర్లతో సీఈవో సుదర్శన్ రెడ్డి సమీక్ష నిర్వహించారు.

నోమ్యాపింగ్, అనామలిస్ ఓటర్ల జాబితాను రాజకీయ పార్టీలకు ఇవ్వాలని సీఈవో తెలిపారు. నోటీసుతో పాటు సమర్పించాల్సిన డాక్యుమెంట్లపై విస్తృత ప్రచారం చేయాలని చెప్పారు. అభ్యంతరాలు, క్లెయిమ్‌ల వివరాలను ప్రతీవారం రాజకీయ పార్టీలకు ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో అదనపు సీఈవో వాసం వెంకటేశ్వర్ రెడ్డి, డిప్యూటీ సీఈవో జీఎస్ చారి పాల్గొన్నారు.

## కౌశిక్‌రెడ్డిపై అభియోగాలు వెనక్కి తీసుకోవాలి: బీఆర్ఎస్

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: శాసనసభ ఎథిక్స్ కమిటీలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి అంశంపై చర్చ జరిగింది. ఛైర్మన్ రేవూరి ప్రకాశ్‌రెడ్డి అధ్యక్షతన ఎథిక్స్ కమిటీ ఈరోజు సమావేశమైంది. ఈ భేటీలో పలు పార్టీలకు చెందిన సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కౌశిక్‌రెడ్డిపై చేసిన అభియోగాలు తొలగించాలని బీఆర్ఎస్ సభ్యులు డిమాండ్ చేశారు. గత అసెంబ్లీ సమావేశాల్లో కడియం శ్రీహరిని ఉద్దేశించి చేయి చూపించి బెదిరించారని, అసభ్య పదజాలంతో దూషించారని కౌశిక్‌రెడ్డిపై కాంగ్రెస్ సభ్యులు రెండు అభియోగాలు మోపారు.

వీడియోలో సైగలు తప్ప వాయిస్ లేదని, ఇతర సభ్యుల వ్యాఖ్యలను కూడా పరిగణనలోకి తీసుకోవాలని బీఆర్ఎస్ డిమాండ్ చేసింది. వివరణ చెప్పుకోవడానికి కౌశిక్‌రెడ్డికి అవకాశం ఇవ్వాలని ఆ పార్టీ సభ్యులు కోరారు. మరోవైపు.. సభా హుందాతనాన్ని గౌరవించాలని కాంగ్రెస్ సభ్యులు పేర్కొన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కావొద్దంటే కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. కౌశిక్‌రెడ్డిపై అభియోగాలు వెనక్కి తీసుకోవాలని బీఆర్ఎస్, భాజపా సభ్యులు ప్రతిపాదించారు. ఎథిక్స్ కమిటీలో కూడా భాజపా, బీఆర్ఎస్ కలిసే పనిచేస్తున్నాయని కాంగ్రెస్ సభ్యులు ఆరోపించారు. వచ్చే సమావేశానికి కౌశిక్‌రెడ్డి, కడియం శ్రీహరిని పిలవాలని ఎథిక్స్ కమిటీ నిర్ణయించింది.

## కూటమిది నాటే సంస్కృతి

మొదటిపేజీ తరువాయి

మంగళగిరిలోని అరణ్యారామం నందవనంలో నిర్వహించిన అశ్వత్థ నారాయణ వివాహం కార్యక్రమంలో సతీమణి పద్మజతో కలిసి ఆయన సాంప్రదాయబద్ధంగా రావి, వేప మొక్కలను నాటారు.

**ప్రకృతి సమతుల్యతకు మొక్కలు**

ఈ సందర్భంగా నాగబాబు మాట్లాడుతూ, ఆహారం, నీరు, గాలిని అందించే భూమాతను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి కర్తవ్యమని తెలిపారు. రావి, వేప చెట్లు కలిసి పెరగడం వల్ల వందలాది జీవరాశులకు ఆవాసం ఏర్పడి జీవ వైవిధ్యం పరిరక్షణకు దోహదపడుతుందని పేర్కొన్నారు. గత ప్రభుత్వానికి నరకడమే తప్ప నాటే ఆలోచన రాలేదని, కూటమి ప్రభుత్వం పర్యావరణ పరిరక్షణకు కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.

**అరణ్యారామం డిజైన్ల పరిశీలన**

రూ.24 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న అరణ్యారామం భవన డిజైన్లను నాగబాబు పరిశీలించారు. పది నెలల్లో పనులు పూర్తి చేస్తామని అధికారులు వివరించారు. నిర్మాణంలో తొలగించిన 73 చెట్లను వేరేచోట విజయవంతంగా పునఃప్రతిష్ఠాపన చేయడాన్ని ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో పీసీసీఎఫ్ పి.వి. చలపతిరావు, ఎన్. నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## వరదల్లో కొట్టుకొచ్చిన 'లాకర్'..

మొదటిపేజీ తరువాయి

ధాడింగ్ జిల్లా పోలీసుల ప్రకారం.. రసువా జిల్లాలోని భోటే కోశి ప్రాంతంలో సంభవించిన వరదల్లో ఓ బ్యాంకు లాకర్ కొట్టుకువచ్చింది. అది ధాడింగ్ జిల్లాలోని నది తీరంలో ఓ చోట కనిపించింది. దానిని గుర్తించిన కొందరు స్థానికులు ఇళ్లకు తీసుకెళ్లి పగలగొట్టారు. అందులో ఉన్న నగదును తీసుకెళ్లిపోయారు. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు నిందితుల కోసం గాలింపు చేపట్టారు. మొత్తం 29 మందిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి సుమారు రూ.50లక్షల నగదును (భారత కరెన్సీలో) స్వాధీనం చేసుకున్నారు.

## గిరిజన ప్రాంతంలో ఉద్యోగాలన్నీ వారికే చెందేలా జీవో తెస్తాం: చంద్రబాబు

మొదటిపేజీ తరువాయి

అందరికీ ఆమోదయోగ్యమైన జీవోను మళ్లీ తీసుకువస్తామని హామీ ఇస్తున్నా. వీలైనంత త్వరగా అన్ని గ్రామాలకు రోడ్లు వేసేలా చర్యలు తీసుకుంటాం. అరకు కాఫీకి ప్రపంచ స్థాయి గుర్తింపు తెచ్చాం. ఏజెన్సీ ప్రజ

## మైసూర్ బొండాలు తిని 61 మంది విద్యార్థులకు అస్వస్థత



కోరుకొండ: తూర్పుగోదావరి జిల్లా కోరుకొండ మండలం దోసకాయలపల్లి సమీపంలోని ఓ విద్యాసంస్థలో 61 మంది హాస్టల్ విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. ఒకే ఆవరణలోని పాఠశాల, జూనియర్ కళాశాలల్లో సుమారు 500 మంది విద్యార్థులు చదువుతున్నారు. ఇదే ఆవరణలో హాస్టల్ విద్యార్థులు 172 మంది ఉన్నారు. వీరందరూ శుక్రవారం ఉదయం మైసూరు బొండాలు తిన్నారు. కాసేపటికి కొంతమంది విద్యార్థులకు కడుపునొప్పి వచ్చింది. మధ్యాహ్నం యథావిధిగా భోజనం చేశారు. ఆ తర్వాత 20 మంది విద్యార్థులకు విరోచనాలు, వాంతులు అవడంతో స్థానికంగా ఉన్న పీహెచ్‌సీలో చికిత్స అందించారు.

సుమారు 40 మంది విద్యార్థులకు ఇవే లక్షణాలు కనబడటంతో రాత్రంతా వైద్య సేవలు అందించారు. అర్ధరాత్రి సమయంలో ఒక విద్యార్థినికి రక్తపు విరోచనం కావడంతో రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మరో ముగ్గురు విద్యార్థులకు దోసకాయపల్లి పీహెచ్‌సీలో చికిత్స అందించారు. జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారిణి పి.కోమలి ఆధ్వర్యంలో వైద్యాధికారులను, సిబ్బందిని నియమించి ఆవరణలోనే వైద్య పరీక్షలు నిర్వహించారు. పలువురికి చికిత్స అందించారు. విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి నిలకడగానే ఉందని కోమలి వెల్లడించారు.

## అది ఆత్మకథనా.. కల్పిత గాథనా:

మొదటిపేజీ తరువాయి

"సోనియాగాంధీ (రాశీఅఋ +ఋఅస్త్రఱ) రాసిన పుస్తకం ఆత్మకథనా లేక కల్పితగాథనా అనేది రచయిత్రి, ప్రచురణకర్త తేల్చుకోవాల్సిన విషయం. ఆత్మకథగా పేర్కొన్న పుస్తకం కల్పిత కథ అయితే.. ప్రచురించడానికి ముందు పబ్లిషర్ దానిని తప్పక పరిశీలిస్తారు. ఆత్మకథ పేరిట మీరు రాజకీయం చేయాలని చూస్తే.. కచ్చితంగా ప్రశ్నలు వస్తాయి. ఈ పుస్తకం విడుదల విషయంలో కాంగ్రెస్ నేతలు అల్లుతోన్న స్టోరీలు విడ్డూరంగా ఉన్నాయి" అని భాజపా కౌంటర్ ఇచ్చింది. ఇవన్నీ దిమాగీ నక్సల్స్ మారువేషాలే!

పుస్తకంలో ఎడిటోరియల్ మార్పులకు రచయిత్రి తిరస్కరించినందునే సోనియా ఆత్మకథను ప్రచురించకూడదని తాము నిర్ణయించుకున్నామని వచ్చిన వార్తలు అవాస్తవమని పెంగ్విన్ సంస్థ వెల్లడించిన సంగతి తెలిసిందే. ప్రచురణకు తాము ఆసక్తిగానే ఉన్నా.. సమాచార వాస్తవ నిర్ధరణకు సూచనలు చేయడం తమ హక్కు అని పేర్కొంది. మోదీ ప్రభుత్వ హయాంలో భారత భూభాగాలను చైనా ఆక్రమించడం, ఆరెస్సెస్ తదితర అంశాలపై మార్పులు చేయడానికి సోనియా అంగీకరించకపోవడంతోనే పుస్తక ప్రచురణకు పెంగ్విన్ వెనకడుగు వేసిందని కాంగ్రెస్ (జశీఅస్త్రతీవంం) ఆరోపిస్తోంది.

## ప్రధాని పర్యటన.. తాష్కెంట్‌లో భారత జాతీయ జెండా రెపరెపలు

మొదటిపేజీ తరువాయి

ప్రధాని నరేంద్ర మోదీ నాలుగు రోజుల విదేశీ పర్యటనలో భాగంగా ఉజ్బెకిస్థాన్, కిర్గిస్థాన్‌లకు బయల్దేరారు. ఆగస్టు 29 నుంచి సెప్టెంబర్ 1 వరకు సాగే ఈ పర్యటనలో ఇరు దేశాలతో ద్వైపాక్షిక సంబంధాల బలోపేతంతో పాటు ప్రాంతీయ, అంతర్జాతీయ అంశాలపై చర్చలు జరగనున్నాయి.

**తాష్కెంట్‌లో ఘన స్వాగతానికి ఏర్పాట్లు**

మోదీ పర్యటన నేపథ్యంలో ఉజ్బెకిస్థాన్ రాజధాని తాష్కెంట్‌లో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. నగరంలోని ప్రముఖ భవనాలు, ప్రాంతాల్లో భారత్-ఉజ్బెకిస్థాన్ స్నేహానికి ప్రతీకగా భారత జాతీయ పతాకాన్ని ప్రదర్శించారు. ఓ భవనంపై భారీగా త్రివర్ణ పతాకాన్ని ప్రదర్శించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

**ద్వైపాక్షిక బంధంపై దృష్టి**

భారత్, ఉజ్బెకిస్థాన్ మధ్య రాజకీయ, ఆర్థిక, రక్షణ, వాణిజ్య, సాంకేతిక రంగాల్లో సహకారం కొనసాగుతోంది. మోదీ పర్యటన సందర్భంగా ఈ సంబంధాలను మరింత విస్తరించే అంశాలపై ఇరు దేశాల నాయకులు చర్చించే అవకాశం ఉంది. వాణిజ్యం, పెట్టుబడులు, డిజిటల్ టెక్నాలజీ, ఇంధనం, ఆరోగ్యం, విద్య, రక్షణ సహకారం వంటి అంశాలు చర్చల్లో ప్రాధాన్యం పొందనున్నాయి.

**ఉజ్బెకిస్థాన్ తర్వాత కిర్గిస్థాన్**

ఉజ్బెకిస్థాన్ పర్యటన అనంతరం మోదీ కిర్గిస్థాన్‌కు వెళ్లనున్నారు. అక్కడ కూడా దేశాధినేతలతో సమావేశమై భారత్-కిర్గిస్థాన్ సంబంధాలపై చర్చించనున్నారు. మధ్య ఆసియా దేశాలతో భారత్ సంబంధాలను మరింత బలోపేతం చేయడంలో ఈ పర్యటన కీలకంగా మారనుంది.

**మధ్య ఆసియాకు వ్యూహాత్మక ప్రాధాన్యం**

మధ్య ఆసియా ప్రాంతం భారత్‌కు వాణిజ్యం, ఇంధన భద్రత, కనెక్టివిటీ, ఉగ్రవాద వ్యతిరేక సహకారం వంటి అంశాల్లో వ్యూహాత్మకంగా కీలకం. ఈ నేపథ్యంలో మోదీ పర్యటన ద్వారా భారత్-మధ్య ఆసియా సంబంధాలకు మరింత ఊతం లభిస్తుందని భావిస్తున్నారు.

లకు ఆదాయం అరకు కాఫీ, మిరియాల నుంచి వస్తోంది?ణ్ణ అని సీఎం తెలిపారు.

## ఏపీ వాణిజ్య పన్నుల శాఖలో ముగ్గురు అధికారుల డిస్మిస్

మొదటిపేజీ తరువాయి

వాణిజ్య పన్నుల శాఖ విజయవాడ-1 డివిజన్, జాయింట్ కమిషనర్ (రాష్ట్ర పన్నులు) కార్యాలయంలోని ఇంటెలిజెన్స్ విభాగంలో పనిచేసిన సమయంలో 2023లో ఈ అధికారుల అవినీతి బయటపడింది. వీరిని ఉద్యోగాల నుంచి డిస్మిస్ చేస్తూ రెవెన్యూ విజిలెన్స్ శాఖ ముఖ్యకార్యదర్శి పీయూష్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు.

## సెప్టెంబర్ 6న చలో హైదరాబాద్: ఉద్యోగుల జేఏసీ

మొదటిపేజీ తరువాయి

ఆ రోజు రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాల ముందు నిరసన కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఉద్యోగులంతా నల్ల బ్యాడ్జీలు ధరించి.. మధ్యాహ్నం సమయంలో కార్యాలయాల ముందు నిరసనల్లో పాల్గొనాలని జేఏసీ పిలుపునిచ్చింది. హైదరాబాద్‌లోని ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో భారీగా ఉద్యోగుల సంకల్ప సభ నిర్వహించనున్నట్లు జేఏసీ ప్రకటించింది.

## మెడకు కరెంట్ వైర్ బిగించి.. ప్రియుడితో కలిసి భర్త హత్య



అన్నమయ్య: అన్నమయ్య జిల్లాలో ఇటీవల జరిగిన హత్య కేసును పోలీసులు ఛేదించారు. వివాహేతర సంబంధానికి భర్త బాలకృష్ణ అడ్డొస్తున్నాడని.. ప్రియుడు రఫీతో కలిసి భార్య హత్య చేసినట్లు పోలీసుల దర్యాప్తులో తేలింది. ఈ మేరకు డీఎస్పీ కృష్ణమోహన్ వివరాలు వెల్లడించారు. ఈ నెల 9న రామాపురం మండలం నీలకంఠరావుపేటలో బాలకృష్ణ హత్యకు గురయ్యాడు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. బాలకృష్ణ భార్య చిన్నక్కను విచారించగా ఆమె నిజం ఒప్పుకొంది. పొలానికి వెళ్లిన బాలకృష్ణ మెడకు కరెంట్ వైరు బిగించి హత్య చేసినట్లు విచారణలో తేలింది. అనంతరం మృతదేహాన్ని సంచిలో మూటకట్టి వ్యవసాయ బావిలో పడేశారు.

# కాంగ్రెస్ మోసాలపై బి ఆర్ ఎస్ కదనభేరి!

**- రేవంత్ సర్కార్ వైఫల్యాలను ప్రజల ముందుంచుదాం**

**- సెప్టెంబర్ 2 నుంచి నిరసనలు కార్యక్రమాలు**



ముస్తాబాద్ / ఆగస్టు 29 ప్రజా దివాన్

కాంగ్రెస్ పార్టీ వెయ్యి రోజుల వైఫల్యాలపై బీఆర్ఎస్ సమరం సెప్టెంబర్ 2 నుంచి వారం రోజుల పాటు నిరసనలు 420 బూటకపు హామీలను ఇంటింటికీ తీసుకెళ్దాం నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు భాగస్వాములు కావాలి ప్రజలను చైతన్యవంతం చేద్దాం. కాంగ్రెస్ మోసాలను ఎండగడదాం! సెప్టెంబర్ 1న తెలంగాణ భవన్‌లో కాంగ్రెస్ సర్కార్‌పై చార్జ్‌షీట్ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలో కాంగ్రెస్ మోసాలపై బిఆర్ఎస్ కాదనభేరి-పార్టీ శ్రేణులకు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు ముస్తాబాద్ మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు భోంపెల్లి సురేందర్ రావు ఆధ్వర్యంలో సన్నాహక సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో పరిపాలన చేపట్టి సెప్టెంబర్ 2 నాటికి 1000 రోజులు పూర్తి అవుతున్న సందర్భంగా రాష్ట్ర ప్రజలను 6 గ్యారంటీలు, 420 హామీలు ఇచ్చి నెరవేరుస్తమని చెప్పి మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజల ముందు నిలదీయడానికి నిరసన కార్యక్రమాల రూపకల్పనకై ముస్తాబాద్ మండలం బిఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలతో సన్నాహక సమావేశంలో పాల్గొన్నారు నాఫ్స్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్ రావు సిరిసిల్ల జిల్లా పార్టీ అధ్యక్షులు తోట అగన్న సిరిసిల్ల నియోజకవర్గ సర్ ఇంచార్జ్ తుల ఉమ పాల్గొని పార్టీ జరిపే నిరసన కార్యక్రమాల వివరాలు తెలియజెయడం జరిగింది ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ రైతు బందు అధ్యక్షులు కల్వకుంట్ల గోపాల్ రావు, సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి, ఉమ్మడి కరీంనగర్ జిల్లా మాజీ కో అప్షన్ సభ్యులు సర్వర్ పాషా, మాజీ చైర్మన్ అంజయ్య, పార్టీ సీనియర్ నాయకులు చీటి వెంకట నర్సింగ రావు, మాజీ సెస్ డైరెక్టర్ కొమ్ము బాలయ్య,మాజీ ఎ ఎం సి చైర్మన్ మాజీ ఎంపీపీ అక్కరాజు శ్రీనివాస్,సర్పంచ్ ఫోరమ్ మండల అధ్యక్షులు చిగురు నరేష్, ముస్తాబాద్ పట్టణ పార్టీ అధ్యక్షులు ఏద్దండీ నర్సింహా రెడ్డి, మాజీ పట్టణ అధ్యక్షులు రాచమడుగు సంతోష్ రావు,గూడూరి భరత్,మాజీ సర్పంచ్ నల్ల నర్సయ్య, ముస్తాబాద్ మండల యూత్ అధ్యక్షులు శీలం స్వామి, మండల అధ్యక్షుడు ఎండీ నవాజ్, పార్టీ నాయకులు చెవుల మల్లేశం యాదవ్,మెంగని మనోహర్, కొండ శ్రీనివాస్ గౌడ్, ఆనంద్ రావు,బైతి నవీన్, కల్వకుంట్ల శ్రీనివాస్ రావు,వివిధ గ్రామాల సర్పంచ్ సర్పంచ్లు అన్ని గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు, పార్టీ నాయకులు , బి ఆర్ ఎస్ ఎస్ వి నాయకులు కార్యకర్తలు పార్టీ యూత్ సభ్యులు పార్టీ నాయకులు వివిధ గ్రామాల సర్పంచ్లు అన్ని గ్రామాల పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు, పార్టీ నాయకులు,నాయకులు కార్యకర్తలు పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# జాతీయ క్రీడ దినోత్సవం వేడుకలు

ముస్తాబాద్ / ఆగస్టు 29 ప్రజా దివాన్



జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ముస్తాబాద్ లో ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో భాగంగా మేజర్ ధ్యాన్ చంద్ చిత్రపటానికి విద్యార్థినీ విద్యార్థులు ఉపాధ్యాయులు పూలమాలలు సమర్పించి నివాళు లర్పించడం జరిగింది. ధ్యాన్ చంద్ మరియు ఆటల గొప్పతనాన్ని పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు అంకం రాజశేఖర్ విద్యార్థినీ విద్యార్థులకు వివరించడం జరిగింది.అదేవిధంగా విద్యార్థులకు వివిధ రకాల క్రీడా పోటీలు నిర్వహించి బహుమతులు ప్రధానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయురాలు పద్మ,ఉపాధ్యాయులు లక్ష్మణ్,యాదగిరి, ఎల్లారెడ్డి,బిక్షపతి,వీరస్వామి, శ్రీనివాస్ వ్యాయమ ఉపాధ్యాయులు రాజశేఖర్ మరియు విద్యార్థి విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

# వేములవాడలో రాష్ట్ర స్థాయి కబడ్డీ మహోత్సవం

**- సెప్టెంబర్ 26 నుంచి 29 వరకు పోటీలు.. 34 జిల్లాల జట్లు, 1358 మంది క్రీడాకారుల హాజరు**

**- యువత క్రీడల్లో రాణించాలి.. వ్యసనాలకు దూరంగా ఉండాలి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**- క్రీడాకారులకు అన్ని సౌకర్యాలు.. రాష్ట్ర మంత్రుల రాకతో పోటీలకు మరింత ప్రతిష్ట**

వేములవాడ / ఆగస్టు 29 ప్రజాదివాస్

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణం మరోసారి రాష్ట్ర స్థాయి క్రీడా వేడుకకు వేదిక కానుంది. సెప్టెంబర్ 26 నుంచి 29 వరకు నాలుగు రోజుల పాటు నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీల సన్నాహక సమావేశం శుక్రవారం త్రినేత్ర ఫంక్షన్ హాల్‌లో రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలోని 33 జిల్లాలతో పాటు హైదరాబాద్ నుంచి మరో జట్టుతో కలిపి మొత్తం 34 బాలుర జట్లు, 34 బాలికల జట్లు ఈ పోటీల్లో పాల్గొంటాయని తెలిపారు. సుమారు 1,358 మంది క్రీడాకారులు హాజరుకానున్న ఈ భారీ క్రీడా సమరాన్ని పండుగ వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు వేగవంతంగా కొనసాగుతున్నాయని చెప్పారు.ఇటీవల వేములవాడలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీల విజయాన్ని గుర్తు చేస్తూ, అదే స్ఫూర్తితో కబడ్డీ పోటీలను మరింత ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. క్రీడాకారులకు వసతి, భోజనం, రవాణా తదితర అంశాల్లో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక కమిటీలు ఏర్పాటు చేసి బాధ్యతలు అప్పగిస్తామని స్పష్టం చేశారు.యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి క్రీడా మైదానాల్లో ఎక్కువ సమయం గడపాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆకాంక్షిస్తున్నారని ఆది శ్రీనివాస్ అన్నారు. రాష్ట్రంలో క్రీడలను మరింత అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు దిశగా చర్యలు చేపడుతోందని తెలిపారు. భవిష్యత్తులో తెలంగాణ క్రీడాకారులు ఒలింపిక్స్ స్థాయిలో రాణించాలనే లక్ష్యంతో



సీఎం కప్ వంటి పోటీలను నిర్వహిస్తున్నట్లు వివరించారు.ఈ రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, డి. శ్రీధర్ బాబు, తుమ్మల నాగేశ్వరరావు తదితరులు హాజరుకానున్నట్లు వెల్లడించారు. పోటీల నిర్వహణపై ప్రజల నుంచి సూచనలు, సలహాలు స్వీకరిస్తామని, జిల్లా ప్రజలు, క్రీడాభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.సమావేశంలో కబడ్డీ సంఘం ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, క్రీడా నిర్వాహకులు పాల్గొన్నారు.

# కోర్టులో ఘనంగా రాఖీ పౌర్ణమి వేడుకలు

**- తోటి న్యాయవాదులకు రాఖీలు కట్టిన మహిళ న్యాయవాదులు**

వేములవాడ / ఆగస్టు 29 ప్రజాదివాస్



వేములవాడ కోర్టు బార్ అసోసియేషన్ హాల్లో రాఖీ పౌర్ణమి వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సీనియర్ సివిల్ జడ్జి అజయ్ కుమార్ జాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మహిళా న్యాయవాదులు తోటి న్యాయవాదులకు రాఖీలు కట్టి, పరస్పరం శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం సీనియర్ సివిల్ జడ్జి అజయ్ కుమార్ జాదవ్ మాట్లాడుతూ రాఖీ పౌర్ణమి సోదరభావం, ఆత్మీయత, పరస్పర గౌరవానికి ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఇలాంటి కార్యక్రమాలు పరస్పర స్నేహభావాన్ని, సోదరభావాన్ని మరింత పెంపొందిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ మహిళా ప్రతినిధి తమిరి అన్నపూర్ణ, లైబ్రరీ సెక్రెటరీ మొగిలి సుజాత, బూర సరిత, పావని, సబ్‌కోర్టు ఏపీపీ అవధూత రజినీకాంత్, బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు గొంటి శంకర్, మాజీ అధ్యక్షులు గుడిసె సదానందం, మాజీ జనరల్ సెక్రెటరీ గడ్డం సత్యనారాయణ రెడ్డి, జాయింట్ సెక్రెటరీ కనికరపు శ్రీనివాస్, పొత్తూరు అనిల్ కుమార్ తో పాటు పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.

# దేశభాషలందు తెలుగు లెస్స... శ్రీకృష్ణదేవరాయలు

**- హాకీ మాంత్రికుడు.. మేజర్ ధ్యాన్ చంద్**

**- విక్కుర్తి లక్ష్మీనారాయణ ప్రధానోపాధ్యాయుడు**

రాజన్న సిరిసిల్ల జిల్లా / ఆగస్టు 29 ప్రజాదివాస్

తెలుగు భాషా దినోత్సవం మరియు జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా వ్యవహారిక భాషోద్యమానికి ఆద్యులు గిడుగు రామమూర్తి జయంతి (తెలుగు భాష దినోత్సవం), భారతదేశపు గొప్ప హాకీ క్రీడాకారుడు మేజర్ ధ్యాన్ చంద్ జయంతి (జాతీయ క్రీడా దినోత్సవం) సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు విక్కుర్తి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ"“ దేశభాషలందు తెలుగు లెస్స' అని శ్రీకృష్ణదేవరాయలు కీర్తించిన మధురమైన భాష మన తెలుగు అని, ఇటాలియన్ ఆఫ్ ది ఈస్ట్ గా ప్రసిద్ధి చెందిన మన మాతృభాష సుసంపదమైన చరిత్ర కలిగినదని, మన భావాలను వ్యక్తీకరించడానికి, మన సంస్కృతిని కాపాడుకోవడానికి భాష ఎంతో ముఖ్యమని, తెలుగు భాష గొప్పతనాన్ని, దాని ప్రాముఖ్యతను భావితరాలకు చాటి చెప్పడమే తెలుగు భాషా దినోత్సవం ముఖ్య ఉద్దేశ్యమని, అప్పట్లో గ్రంథాలకే పరిమితమైన కఠినమైన గ్రాంథిక భాషను సామాన్యులకు కూడా అర్థమయ్యే వ్యవహారిక భాషగా (వాడుక భాష)గా మార్చడానికి గిడుగు రామ్మూర్తి పంతులు ఎంతో పోరాటం చేశారని, పాఠశాలల్లో ,కోర్టుల్లో వాడుక భాషలో ఉపయోగించాలని ఉద్యమించారని, సవర లాంటి గిరిజన భాషలకూ లిపిని, వ్యాకరణాన్ని రూపొందించిన గొప్ప భాషా శాస్త్రవేత్త గిడుగు అని, ఆయన చేసిన ఈ నిస్వార్థ సేవలకు గుర్తింపుగా ఆయన పుట్టినరోజును తెలుగు భాషా దినోత్సవం గా జరుపుకుంటున్నామని, భాష అనేది కేవలం మాట్లాడే సాధనం మాత్రమే కాదు అని, అది మన సంస్కృతికి ,ఆచారాలకు, మన జాతి ఆత్మ గౌరవానికి ప్రతీక అని, నేటి ఆధునిక యుగంలో ఆంగ్ల భాష మోజులో పడి చాలామంది మాతృభాషను నిర్లక్ష్యం చేస్తున్నారని, ఇంటిలో, బయట తెలుగు మాట్లాడడానికి కూడా ఇబ్బంది పడే పరిస్థితి రావడం బాధాకరమని, తెలుగు కనుమరుగై పోకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్క తెలుగువాడి పై ఉందని, అదేవిధంగా భారత దేశపు గొప్ప హాకీ క్రీడాకారుడు మేజర్ ధ్యాన్ చంద్ జన్మదినం సందర్భంగా హాకీరంగంలో




ధ్యాన్ చంద్ చేసిన విశేష సేవలకు గుర్తుగా జాతీయ క్రీడా దినోత్సవం జరుపుకుంటున్నామని, ఆయనను “హాకీ మాంత్రికుడు” అని పిలుస్తారని, ఈ రోజున దేశవ్యాప్తంగా క్రీడాకారులు, శిక్షకులను ప్రభుత్వం ఘనంగా సత్కరిస్తుందని, క్రీడల ప్రాముఖ్యతను, శారీరక దృఢత్వాన్ని యువతలో పెంచడానికి పోటీలు నిర్వహిస్తారని, ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి ఖేల్ రత్న,అర్జున అవార్డులు అందజేస్తారని, ప్రతిభగల క్రీడాకారులను ప్రభుత్వం ప్రోత్సహించాలని” పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దుర్శేటి లక్ష్మీనారాయణ,కంకెల్కార్ మోహన్, అంగన్వాడి ఉపాధ్యాయురాలు లిక్కిడి మంజుల, పులి శారద మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# వేములవాడ

## భీమేశ్వరాలయంలో భక్తుల రద్దీ

**- రాఖీ పౌర్ణమి వేళ స్వగ్రామాలకు వచ్చిన భక్తుల మొక్కులు**

వేములవాడ / ఆగస్టు 29 ప్రజాదివాస్



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధాలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయానికి భక్తులు భారీగా పోటెత్తారు. నిన్న రాఖీ పౌర్ణమి వేడుకలు ఘనంగా ముగియడంతో, ఈరోజు తమ స్వస్థలాలకు తిరుగు ప్రయాణమైన భక్తులు ఆలయానికి తరలివచ్చారు. రాఖీ పండుగ సందర్భంగా పుట్టింటికి వచ్చిన వివాహిత మహిళలు, ఇతర ప్రాంతాల్లో ఉద్యోగాలు చేస్తూ స్వగ్రామాలకు చేరుకున్న వారు వేడుకలు పూర్తి చేసుకుని, తిరిగి తమ గమ్యస్థానాలకు వెళ్లే ముందు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక మొక్కులు తీర్చుకున్నారు. ఉదయాన్నే ఆలయానికి చేరుకున్న భక్తులు స్వామివారికి తలనీలాలు సమర్పించి, కోడె మొక్కులు చెల్లించారు. అనంతరం ప్రత్యేక అభిషేకాలు, అన్నపూజలు, కుంకుమ పూజలు నిర్వహించి, గండ దీపంలో నూనె పోసి తమ మొక్కులను భక్తిశ్రద్ధలతో తీర్చుకున్నారు. దర్శనానికి వచ్చిన భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా దేవస్థాన అధికారులు, ఎస్పీఎఫ్ (స్పాఫ్) పోలీస్ సిబ్బంది సమన్వయంతో భద్రతా ఏర్పాట్లు, పర్యవేక్షణ చేపట్టారు. ఆలయ ప్రధాన అర్చకులు, వేద పండితులు భక్తులకు పూజాదికాలు శాస్త్రోక్తంగా నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ వివరాలను ఆలయ పీఆర్ఓ పెరిక శ్రీనివాస్ ఒక ప్రకటనలో వెల్లడించారు.

# కాంగ్రెస్ 1000 రోజుల వైఫల్యాలపై బీఆర్ఎస్ పోరుబాట

**- సెప్టెంబర్ 2 నుంచి వారం రోజుల నిరసనలు: చల్మెడ లక్ష్మినరసింహారావు పిలుపు**
**- 420 హామీల మోసాన్ని ప్రజల్లోకి తీసుకెళ్తాం: బీఆర్ఎస్**

వేములవాడ / ఆగస్టు 29 ప్రజాదివాస్




కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులు పూర్తవుతున్న నేపథ్యంలో ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు బీఆర్ఎస్ పార్టీ కార్యాచరణను సిద్ధం చేసిందని వేములవాడ నియోజకవర్గ బీఆర్ఎస్ ఇంచార్జి చల్మెడ లక్ష్మినరసింహారావు తెలిపారు.శనివారం పట్టణంలోని తన నివాసంలో నియోజకవర్గానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సెప్టెంబర్ 2 నుంచి వారం రోజుల పాటు కాంగ్రెస్ ప్రభుత్వంపై నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు వెల్లడించారు.ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన 420 హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. వెయ్యి రోజులు గడిచినా అనేక హామీలు నెరవేరకపోవడంతో ప్రజల్లో తీవ్ర అసంతృప్తి నెలకొందని పేర్కొన్నారు. ప్రభుత్వ మోసపూరిత వైఖరి, పాలనా వైఫల్యాలు, అవినీతి అంశాలను వినూత్న రీతిలో ప్రజలకు వివరించాలని పార్టీ శ్రేణులకు సూచించారు.మండల స్థాయి నుంచి గ్రామ స్థాయి వరకు పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలని పిలుపునిచ్చారు.

# శాత్రాజుపల్లి వద్ద ప్రధాన రహదారిపై బుంగ..

**- ఏడాది దాటకముందే మళ్లీ సమస్య.. సమస్యను పరిష్కరించాలంటూన్న కొండగట్టు భక్తులు, స్థానికులు**

వేములవాడ / ఆగస్టు 29 ౦రాజాదివాస్

వేములవాడ మున్సిపల్ పరిధిలోని శాత్రాజుపల్లి వద్ద ప్రధాన రహదారిపై మిషన్ భగీరథ పైప్‌లైన్‌కు భారీ బుంగ ఏర్పడి, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గత ఏడాది ఇదే ప్రాంతంలో పైప్‌లైన్ లీకేజీ కావడంతో కొండగట్టుకు వెళ్లే రాకపోకలను




దాదాపు వారం రోజుల పాటు నిలిపివేసి మరమ్మతులు చేపట్టిన విషయం తెలిసిందే. మళ్లీ అదే స్థానంలో కొత్తగా బుంగ పడటంతో ఈ మార్గంలో ప్రయాణించే వాహనదారులు, కొండగట్టుకు వెళ్లే భక్తులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎలాంటి ప్రమాదాలు జరగకముందే అధికారులు వెంటనే స్పందించి, రహదారిపై ఏర్పడిన బుంగకు శాశ్వత మరమ్మతులు చేసి పూర్తిస్థాయిలో రక్షణ చర్యలు చేపట్టాలని స్థానికులు, ప్రయాణికులు కోరుతున్నారు.

# కోర్టులో ఘనంగా రాఖీ పౌర్ణమి వేడుకలు

**- తోటి న్యాయవాదులకు రాఖీలు కట్టిన మహిళ న్యాయవాదులు**

వేములవాడ / ఆగస్టు 29 ప్రజాదివాస్




వేములవాడ కోర్టు బార్ అసోసియేషన్ హాల్లో రాఖీ పౌర్ణమి వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సీనియర్ సివిల్ జడ్జి అజయ్ కుమార్ జాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మహిళా న్యాయవాదులు తోటి న్యాయవాదులకు రాఖీలు కట్టి, పరస్పరం శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం సీనియర్ సివిల్ జడ్జి అజయ్ కుమార్ జాదవ్ మాట్లాడుతూ రాఖీ పౌర్ణమి సోదరభావం, ఆత్మీయత, పరస్పర గౌరవానికి ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఇలాంటి కార్యక్రమాలు పరస్పర స్నేహభావాన్ని, సోదరభావాన్ని మరింత పెంపొందిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ మహిళా ప్రతినిధి తమిరి అన్నపూర్ణ, లైబ్రరీ సెక్రెటరీ మొగిలి సుజాత, బూర సరిత, పావని, సబ్‌కోర్టు ఏపీపీ అవధూత రజినీకాంత్, బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు గొంటి శంకర్, మాజీ అధ్యక్షులు గుడిసె సదానందం, మాజీ జనరల్ సెక్రెటరీ గడ్డం సత్యనారాయణ రెడ్డి, జాయింట్ సెక్రెటరీ కనికరపు శ్రీనివాస్, పొత్తూరు అనిల్ కుమార్ తో పాటు పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.

# కంటి దానం మహాదానం.. మరో ఇద్దరికి చూపునివ్వండి

**- 41వ జాతీయ నేత్రదాన పక్షోత్సవాల సందర్భంగా అవగాహన కార్యక్రమాలు**
**- కంటి వ్యాధులకు ఉచిత సలహాలు, చికిత్సలు, ఆపరేషన్లు అందుబాటులో ఉన్నాయి: డీఎంహెచ్‌వో డాక్టర్ అంజేలా ఆల్ఫ్రెడ్**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఆగస్టు 29 / ప్రజాదివాస్

కంటి చూపు మనిషికి అత్యంత విలువైన వరమని, ఒకసారి చూపు కోల్పోతే తిరిగి పొందడం కష్టమని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ అంజేలా ఆల్ఫ్రెడ్ అన్నారు. 41వ జాతీయ నేత్రదాన పక్షోత్సవాల సందర్భంగా రంగినేని ట్రస్ట్ ఓల్డ్ ఏజ్ హోం (రగుడు), లగిశెట్టి శ్రీనివాస్ ఓల్డ్ ఏజ్ హోం (తంగళ్లపల్లి), ప్రభుత్వ వృద్ధాశ్రమం (మండేపల్లి)లలో నిర్వహించిన అవగాహన సమావేశాల్లో ఆమె పాల్గొని మాట్లాడారు.భారతదేశంలో సుమారు 12 లక్షల మంది కార్నియా సంబంధిత అంధత్వంతో బాధపడుతున్నారని, వీరిలో అధిక సంఖ్యలో చిన్నారులే ఉన్నారని తెలిపారు. కార్నియా దానం ద్వారా అంధులకు చూపు ప్రసాదించే అవకాశం ఉందని పేర్కొన్నారు. జిల్లాలో ఆగస్టు 25 నుంచి సెప్టెంబర్ 8 వరకు 41వ జాతీయ నేత్రదాన పక్షోత్సవాలను నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు.1986 ఆగస్టు 25న మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ నేత్రదాన వాగ్దానం చేసి దేశ ప్రజలకు ఆదర్శంగా నిలిచారని గుర్తు చేశారు. అప్పటి నుంచి ప్రతి సంవత్సరం దేశవ్యాప్తంగా నేత్రదాన పక్షోత్సవాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. "నేత్రదానం చేయండి – మరో ఇద్దరికి చూపుని ప్రసాదించండి" అంటూ ప్రజలకు పిలుపునిచ్చారు.మరణించిన వ్యక్తి కళ్లను ఆరు గంటలలోపు సేకరించాల్సి ఉంటుందని తెలిపారు. కంటి అద్దాలు వాడేవారు, మధుమేహం, రక్తపోటు ఉన్నవారు, కంటిశుక్లం ఆపరేషన్ చేయించుకున్నవారు కూడా నేత్రదానం చేయవచ్చని వివరించారు.ఇంట్లో లేదా బంధువుల్లో ఎవరైనా మరణించిన వెంటనే సమీప నేత్రసేకరణ కేంద్రానికి సమాచారం ఇవ్వాలని సూచించారు. గదిలో ఫ్యాన్ ఆఫ్ చేసి, మృతుని కళ్లను మూసి, కంటి రెప్పలపై తడి గుడ్డ లేదా ఐస్ ఉంచాలని, తలకు దిండు పెట్టాలని చెప్పారు. నిపుణులు మృతుని వద్దకే చేరుకుని 15 నుంచి 20 నిమిషాల్లో ప్రక్రియ పూర్తి చేస్తారని, శరీర ఆకృతిలో ఎలాంటి మార్పు ఉండదని తెలిపారు. నేత్రదాత, గ్రహీత వివరాలు పూర్తిగా గోప్యంగా




ఉంచబడతాయని పేర్కొన్నారు.నేత్రసేకరణ నుంచి కార్నియా అమర్చే వరకు మొత్తం ప్రక్రియ ఉచితంగా జరుగుతుందని, కంటి సంబంధిత వ్యాధులకు సలహాలు, చికిత్సలు, శస్త్రచికిత్సలు కూడా ఉచితంగా అందుబాటులో ఉన్నాయని వెల్లడించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అంధత్వ నివారణ కార్యక్రమ అధికారి డాక్టర్ నయీమ్ జహా, రాజేందర్, నిఖిల్, నాగరాజు, ఆప్టోమెట్రిస్టులు, వృద్ధాశ్రమాల కోఆర్డినేటర్ మమత తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడ రాజన్న సేవలో మంత్రి పొన్నం ప్రభాకర్, విప్ ఆది శ్రీనివాస్

**- భీమేశ్వరాలయంలో ప్రత్యేక పూజలు.. రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురవాలని స్వామివారిని వేడుకున్న మంత్రి**
**- అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటు హక్కును కాపాడుకోవాలి: మంత్రి పొన్నం ప్రభాకర్**
**- ఓటర్ల జాబితా సవరణపై ప్రజలు, రాజకీయ పార్టీలు అప్రమత్తంగా ఉండాలి**

వేములవాడ, ఆగస్టు 29 / ప్రజాదివాస్

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారి దేవస్థాన అనుబంధ ఆలయమైన భీమేశ్వరాలయంలో రాష్ట్ర బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌తో కలిసి శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు మంత్రికి, విప్‌కు మంగళహారతులతో స్వాగతం పలికి స్వస్తివచనాలు నిర్వహించి శేషవస్త్రాలతో సత్కరించారు.దర్శనం అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. స్వామివారి దివ్య ఆశీస్సులు తెలంగాణ ప్రజలందరిపై ఉండాలని ప్రార్థించినట్లు తెలిపారు. రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురిసి పంటలు బాగా




పండాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.కొత్తకొండ వీరభద్రస్వామి నక్షత్రమాల ధరించే కార్యక్రమం సందర్భంగా వేములవాడకు వచ్చినట్లు మంత్రి తెలిపారు. కాకతీయుల కాలం నాటి చరిత్ర కలిగిన కొత్తకొండ క్షేత్రం తెలంగాణ సంస్కృతి, ఆధ్యాత్మిక వైభవానికి ప్రతీక అని పేర్కొన్నారు. ప్రజలు ఇటువంటి పుణ్యక్షేత్రాలను దర్శించుకోవాలని సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం ముందుకు సాగుతోందన్నారు.ఓటు హక్కుపై అప్రమత్తంగా ఉండాలి రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతున్న ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియపై ప్రజలు, రాజకీయ పార్టీలు అప్రమత్తంగా ఉండాలని మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు. ప్రజాస్వామ్యంలో ఓటు అత్యంత శక్తివంతమైన హక్కు అని, అర్హత ఉన్న ప్రతి పౌరుడి పేరు ఓటర్ల జాబితాలో ఉండేలా చూసుకోవాలని కోరారు.ఓటర్ల జాబితాలో పేర్లు, స్పెల్లింగ్‌లో తప్పులు ఉన్నా, అధికారులు నోటీసులు జారీ చేసినా వెంటనే సంబంధిత ఆధారాలతో అధికారులను సంప్రదించి సరిదిద్దుకోవాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు బూత్ స్థాయిలో పర్యటిస్తూ ఓటర్లకు అవసరమైన సహాయాన్ని అందించాలని మంత్రి ఆదేశించారు.గతంలో కొన్ని రాష్ట్రాల్లో ఓటర్ల జాబితా పునర్విమర్శపై వివాదాలు, ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో తెలంగాణలో ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ నిష్పక్షపాతంగా, పారదర్శకంగా కొనసాగాలని మంత్రి స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, ఆలయ అధికారులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ క్రీడా దినోత్సవం ఘనంగా నిర్వహణ

**- సిరిసిల్ల మినీ స్టేడియంలో వాలీబాల్, కబడ్డీ, ఆర్చరీ పోటీలు**
**- జాతీయ స్థాయిలో ప్రతిభ చాటిన 20 మంది క్రీడాకారులకు గోల్డ్, సిల్వర్ మెడల్స్ ప్రదానం**
**- 210 మంది క్రీడాకారులు, విద్యార్థులు, యువజన సంఘాల సభ్యుల పాల్గొనిక**

రాజన్న సిరిసిల్ల జిల్లా / ఆగస్టు 29 ప్రజాదివాస్

మేజర్ ధ్యాన్‌చంద్ జయంతిని పురస్కరించుకొని నేషనల్ స్పోర్ట్స్ డే--2026 వేడుకలను శనివారం సిరిసిల్ల మినీ స్టేడియంలో ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ హైదరాబాద్ ఆదేశాలు, జిల్లా కలెక్టర్ అనుమతితో నిర్వహించిన ఈ కార్యక్రమంలో జిల్లావ్యాప్తంగా క్రీడాకారులు, విద్యార్థులు, యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు.ఈ సందర్భంగా వాలీబాల్, కబడ్డీ, ఆర్చరీ క్రీడా పోటీలను నిర్వహించారు. పోటీల్లో ప్రతిభ కనబర్చిన విజేతలకు గోల్డ్, సిల్వర్ మెడల్స్, మెమెంటోలు, ప్రశంసా పత్రాలను అందజేసి అభినందించారు.అలాగే జాతీయ స్థాయిలో వివిధ క్రీడాంశాల్లో పాల్గొని విజయాలు సాధించిన 20 మంది క్రీడాకారులను ప్రత్యేకంగా సన్మానించారు. జిల్లా విద్యాశాఖ అధికారి మొండయ్య, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అఫ్జల్ బేగం, నెహ్రూ యువ కేంద్ర కోఆర్డినేటర్ కిరణ్ కుమార్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. యువత క్రీడల్లో రాణించి జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో గుర్తింపు తీసుకురావాలని ఆకాంక్షించారు.జిల్లా యువజన మరియు క్రీడల శాఖ అధికారి ఏ.రాందాస్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ నోడల్ ఆఫీసర్ డి.ప్రభాకర్, వాలీబాల్ అకాడమీ కోచ్‌లు, కబడ్డీ కోచ్‌లు, ఇతర క్రీడా శిక్షకులు, క్రీడాకారులు, వారి తల్లిదండ్రులు, యూత్ అసోసియేషన్ సభ్యులు, పాఠశాలలు,



కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు.దాదాపు 210 మంది హాజరైన ఈ క్రీడా వేడుకలు ఉత్సాహభరిత వాతావరణంలో విజయవంతంగా ముగిశాయి.

# శ్రీ ప్రతిభ విద్యాలయంలో ఘనంగా మాతృభాషా, జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలు

ప్రజాదివాస్
శ్రీ ప్రతిభ విద్యాలయ అధినేత దాసం శేషారావు సూచనల మేరకు శనివారం పాఠశాలలో తెలుగు మాతృభాషా దినోత్సవం,జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.విద్యార్థుల్లో మాతృభాష పట్ల అభిమానం,గౌరవంతో పాటు క్రీడలపై ఆసక్తిని పెంపొందించడమే లక్ష్యంగా కార్యక్రమాలను నిర్వహించారు.ముందుగా ప్రముఖ భాషావేత్త గిడుగు రామమూర్తి పంతులు చిత్రపటానికి ప్రాథమిక విభాగం ప్రధానోపాధ్యాయిని బి రాణి,తెలుగు ఉపాధ్యాయులు నాగలక్ష్మి,తాతాజీ,ఏవో నాగేశ్వరరావు పూలమాలలు వేసి నివాళు లర్పించారు.అనంతరం తెలుగు భాష



గొప్పతనం,విశిష్టత,నిత్యజీవితంలో మాతృభాష ప్రాధాన్యతను ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు,తెలుగు ఉపాధ్యాయులు ఆలపించిన తెలుగు గేయాలు ఆకట్టుకున్నాయి.జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా క్రీడల ప్రాధాన్యత,విద్యార్థుల జీవితంలో క్రీడలు పోషించే పాత్రను ఉపాధ్యాయులు వివరించారు.క్రీడల ద్వారా క్రమశిక్షణ,శారీరక దృఢత్వం,పట్టుదల,జట్టు స్ఫూర్తి వంటి లక్షణాలు పెంపొందుతాయని పేర్కొన్నారు.భారత హాకీ దిగ్గజం మేజర్ ధ్యాన్‌చంద్ జయంతిని పురస్కరించుకుని ఆయన క్రీడా ప్రస్థానం,దేశానికి అందించిన సేవలు,హాకీ రంగంలో సాధించిన ఘనతలను విద్యార్థులకు వివరించారు.చదువుతో పాటు క్రీడల్లోనూ చురుకుగా పాల్గొని తమ ప్రతిభను వెలికితీసుకోవాలని
సూచించారు.మాతృభాష,తెలుగు సంస్కృతిపై గౌరవంతో పాటు క్రీడా స్ఫూర్తిని విద్యార్థుల్లో పెంపొందించేలా నిర్వహించిన ఈ వేడుకలు ఉత్సాహభరితంగా సాగాయి.కార్యక్రమంలో ఉపాధ్యాయులు,విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# బాధితులకు అండగా సీఎం సహాయనిధి

**- 110 మంది లబ్ధిదారులకు రూ.64.49 లక్షల చెక్కుల పంపిణీ**





ప్రజాదివాస్
అనారోగ్యంతో బాధపడుతూ వైద్య ఖర్చులు భరించలేని బాధితులకు ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) అండగా నిలుస్తోందని చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య అన్నారు. ఎమ్మెల్యే చొరవతో ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి చీరాల నియోజకవర్గానికి చెందిన 110 మంది లబ్ధిదారులకు రూ.64,49,768 మంజూరయ్యాయి. ఈ మేరకు శనివారం చీరాల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఇప్పటివరకు చీరాల నియోజకవర్గంలో 1,142 మంది లబ్ధిదారులకు రూ.10.47 కోట్ల మేర ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆర్థిక సాయం అందించినట్లు తెలిపారు. ప్రైవేటు ఆసుపత్రుల్లో చికిత్స పొందిన బాధితులు వైద్య ఖర్చులకు సంబంధించిన నగదు రసీదులతో సీఎంఆర్ఎఫ్‌కు దరఖాస్తు చేసుకుంటే, విచారణ అనంతరం అర్హులకు ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు పేర్కొన్నారు.రాష్ట్రంలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లోనూ కార్పొరేట్ స్థాయి వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోందన్నారు. అనారోగ్యంతో బాధపడుతూ ఖరీదైన వైద్యం పొందలేని పేద, మధ్యతరగతి కుటుంబాలకు సీఎం సహాయనిధి ఎంతో భరోసాగా నిలుస్తోందని చెప్పారు. ప్రతి ఒక్కరి ఆరోగ్యాన్ని పరిరక్షించడంతోపాటు మెరుగైన సమాజాన్ని నిర్మించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పనిచేస్తున్నారని అన్నారు.సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆర్థిక సాయం అందించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్యకు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కౌతరపు జనార్ధన్, పట్టణ, గ్రామ పార్టీ అధ్యక్షులు, కూటమి నాయకులు, వివిధ హోదాల్లో ఉన్న నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మైలవరం ఇంజనీరింగ్ కాలేజీలో తెలుగు భాషా దినోత్సవం

ప్రజాదివాస్
మాతృభాష పరి రక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని యల్.బి.ఆర్.సి.ఇ ప్రిన్సిపాల్ డా.కె.అప్పారావు అన్నారు. మాతృభాష దినోత్సవాన్ని పురస్కరించుకొని కళాశాల యన్.యస్.యస్ విభాగం విద్యార్థిని ,విద్యార్థులకు తెలుగు భాష పై ఉన్న విశేషతను, ప్రాచీనతను, సంస్కృతిని ఈతరం, రాబోయే తరాలకు అందించాలని వకృత్వం, వ్యాస రచన ,క్విజ్ అంశాలను నిర్వహించారు. ఈ పోటిలకు విద్యార్థుల నుండి అనూహ్య స్పందన వచ్చింది. కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.అప్పారావు మాట్లాడుతూ దేశ భాష లందు తెలుగు లెస్స.నానుడిని ప్రతి ఒక్కరు స్ఫూర్తి గా తీసుకోవాలని, తెలుగు ఉనికి చాటుకునేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని, తెలుగు అకాడమీలను పునరుద్దరించి, పాటశాలలో, కళాశాల లో తెలుగును పాట్యంసంగా చేర్చి తెలుగు భాషాభివృద్ధికి తోడ్పడాలని అలాగే తెలుగు భాషకు సేవలందించిన కవుల సమ్మేళనంను ప్రతి ఒక్కరు గుర్తు చేసుకోవాలని తెలిపారు.కళాశాల
యన్.యస్.యస్.విభాగాధిపతి డా.బి.శివహరి ప్రసాద్ ప్రసంగిస్తూ తేనె లొలుకు తెలుగు భాషకు ఉన్న వైభావాన్ని, ప్రాభావాన్ని తెలియ చేయడానికి ప్రతి ఒక్కరు ముందుకు రావాలని, ప్రభుత్వ,ఇతర కార్యక్రమాలు తెలుగులో జరిగేలా చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు తెలుగులో ఉండేలా చూడాలని అలాగే తెలుగును పరిరక్షించే చట్టాలు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగు తల్లి చిత్ర పటానికి ముందుగా పుష్ప మాల వేసి తెలుగు తల్లిని, తెలుగు భాష ను స్మరించుకున్నారు.అనంతరం




వకృత్వం, వ్యాస రచన, క్విజ్ లలో మొదటి, ద్వితీయ స్దానాలు సాధించిన వారికి తెలుగు భాషా సంస్కృతి ని ఇనుమడించే పుస్తకాలు, సర్టిఫికెట్స్ ను అందించారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా..బి.రమేష్ రెడ్డి , డీన్లు, వివిధ విభాగాధిపతులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొనారు.

# మైలవరం ఎల్ హెచ్ ఆర్ కళాశాలలో జాతీయ క్రీడా దినోత్సవం

ప్రజాదివాస్
భారత హాకీ దిగ్గజం ఆర్మీ అధికారి మేజర్ ధ్యాంచంద్ పేరున నిర్వహించే జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలు గత రెండు రోజులుగా స్థానిక లకిరెడ్డి హనిమిరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించడం జరిగిందని కళాశాల ఫిజికల్ డైరెక్టర్ మేజర్ మన్నే స్వామి తెలియజేశారు.మొదటి రోజు కళాశాల నుండి జాతీయ స్థాయిలో వివిధ క్రీడాంశంలలో ప్రాతినిధ్యం వహించిన 34 మంది విద్యార్థులకు మరియు యూనివర్సిటీ ఛాంపియన్స్ గా నిలిచిన మహిళల కబడ్డీ, పురుషుల బాల్ బాడ్మింటన్ , ఫెన్సింగ్ మరియు అమరావతి ఛాంపియన్షిప్ కి ఎంపికైన మహిళా ఖో ఖో, వాలీ బాల్ క్రీడాకారులకు నేషనల్ స్పోర్ట్స్ సర్టిఫికెట్స్ కళాశాల ప్రిన్సిపల్ డా.ఎస్.మాధవి అందచేశారు రెండో రోజు ధ్యాన్ చంద్ ను స్మరించు కుంటూ కలశాలనుండి క్రీడస్పూర్తి ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ కళాశాలలో విద్యతో పాటు క్రీడలకు కూడా మంచి ప్రాధాన్యత ఉందని అన్నారు కార్యక్రమములో ×ూాజ కన్వీనర్ కరిముల్లా గారు వైస్ ప్రిన్సిపాల్ అబూబకర్ స్పోర్ట్స్బోర్డ్ మెంబర్ డా. ఫణి పాల్గొన్నారు




# క్రీడలు జీవన నైపుణ్యాలను పెంపొందిస్తాయి - అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి ఈ వి ఎల్ నాయుడు.

**- క్రీడల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరుస్తున్న వేద సంహిత ను సత్కరించిన డాక్టర్ నాయుడు**




ప్రజాదివాస్
స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాల క్రీడా విభాగం, ఎన్ ఎస్ ఎస్ ఆధ్వర్యంలో హాకీ మాంత్రికుడు ధ్యాన్చంద్ జయంతి సందర్భంగా ఆదిత్య డిగ్రీ కళాశాలలో జాతీయ క్రీడా దినోత్సవం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి ఈ వి ఎల్ నాయుడు విద్యార్థులు క్రీడల్లో రాణించాలని, క్రీడలు జీవన నైపుణ్యాలను పెంపొందిస్తాయని అన్నారు. శారీరక దృఢత్వానికి ప్రతి ఒక్కరూ క్రీడలలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా దేశానికి బంగారు బతకాలని అందిస్తున్న ఉత్తమ క్రీడాకారులను ప్రస్తావించారు. ఈ సందర్భంగా నిర్వహించిన వాలీ బాల్, త్రో బాల్ పోటీలలో విజేతలకు పతకాలను, ప్రశంసా పత్రాలను అందించారు. అథ్లెటిక్స్ లో అత్యధిక పథకాలు సాధించిన లక్ష్మీ వేద సంహితను డాక్టర్ నాయుడు సత్కరించారు.ఈ పోటీలలో పాల్గొన్న విద్యార్థులను చైర్మన్ నల్లమిల్లి శేషారెడ్డి, డిగ్రీ కళాశాలల సెక్రటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణా రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు టి తేజేశ్వరరావు, అశ్విని మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యం మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు

ప్రజాదివాస్
ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని, వాటికి సత్వర పరిష్కారం చూపించాలనే లక్ష్యంతో మైలవరంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో శుక్రవారం ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు పాల్గొని నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడి సమస్యలను పరిశీలించి, అర్హత ఉన్న కేసుల్లో నిబంధనల ప్రకారం త్వరితగతిన పరిష్కారం చూపించాలని సూచించారు.ప్రజలకు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి లేకుండా, వారి సమస్యలను నేరుగా ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకువచ్చే వేదికగా ప్రజాదర్బార్ కార్యక్రమాలు ఉపయోగపడుతున్నాయని పేర్కొన్నారు.

# లక్షలు వెచ్చించారు.. తాళాలు వేశారు!

**- నిరుపయోగంగా మున్సిపల్ మరుగుదొడ్లు.. స్థానికులు, బాటసారుల అవస్థలు**

రాజన్న సిరిసిల్ల జిల్లా / ఆగస్టు 29 ప్రజాదివాస్
సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని ఫారెస్ట్ కార్యాలయం పక్కన ఉన్న మున్సిపల్ పబ్లిక్ మరుగుదొడ్లు నిర్వహణ కరువై నిరుపయోగంగా మారాయి. ప్రజాధనం లక్షల రూపాయలు



వెచ్చించి నిర్మించిన ఈ టాయిలెట్లు చాలా రోజులుగా మూతపడి ఉండటంతో పరిసర ప్రాంతమంతా పిచ్చిమొక్కలు మొలిచి, తీవ్ర దుర్వాసన వెదజల్లుతోంది.సమీపంలోనే ఆర్డీవో కార్యాలయం, పోలీస్ స్టేషన్ సహా పలు ప్రభుత్వ దవాఖానలు, ఆఫీసులు ఉండటంతో వివిధ పనుల నిమిత్తం దూర ప్రాంతాల నుంచి వచ్చే వందలాది మంది ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా మహిళలు, వృద్ధులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. ఈ మార్గంలో కాలినడకన వెళ్లే బాటసారులు దుర్వాసన భరించలేక ముక్కు మూసుకొని వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. నిధులు వెచ్చించి నిర్మించిన మరుగుదొడ్లను ఇలా ఆదరణ లేకుండా వదిలేయడంపై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు తక్షణమే స్పందించి, మరుగుదొడ్లను శుభ్రం చేయించి తిరిగి ప్రజల వినియోగంలోకి తీసుకురావాలని కోరుతున్నారు.

# విమర్శలు కాదు.. అభివృద్ధి చేసి చూపించండి..

**- కాంగ్రెస్ నేతలకు బీఆర్ఎస్ నాయకుల సవాల్**

**- గంప గోవర్ధన్‌పై విమర్శలు సరికాదు.. బీఆర్ఎస్ హయాంలో జరిగిన అభివృద్ధి కనిపించడం లేదా?**

ప్రజాదివాస్
కాంగ్రెస్ నాయకులు రాజకీయ విమర్శలకు స్వస్తి పలికి కామారెడ్డి అభివృద్ధిపై దృష్టి సారించాలని బీఆర్ఎస్ నాయకులు హితవు పలికారు. గత ఏడాది భారీ వర్షాల కారణంగా కామారెడ్డి పట్టణంలో దెబ్బతిన్న డివైడర్ల మరమ్మతుల కోసం బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నాకు కౌంటర్‌గా కాంగ్రెస్ నాయకులు నిర్వహించిన మీడియా సమావేశంలో చేసిన విమర్శలపై బీఆర్ఎస్ నాయకులు శనివారం ఘాటుగా స్పందించారు.రాజకీయ విమర్శలు చేయడం సులభమని, అయితే ప్రజలకు ఉపయోగపడే అభివృద్ధి పనులు చేసి చూపించడమే ముఖ్యమని వారు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కామారెడ్డి నియోజకవర్గానికి చేసిన అభివృద్ధి ఏమిటో ప్రజలకు వివరించాలని సవాల్ విసిరారు.గంప గోవర్ధన్‌పై విమర్శలు సరికాదు కామారెడ్డి అభివృద్ధికి కృషి చేసిన మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్‌పై కాంగ్రెస్ నాయకులు విమర్శలు చేయడం సరికాదని బీఆర్ఎస్ నాయకులు అన్నారు. ఆయన హయాంలో చేపట్టిన పలు అభివృద్ధి పనులను ప్రజలు ఇప్పటికీ గుర్తుంచుకున్నారని పేర్కొన్నారు.బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కామారెడ్డికి జిల్లా కేంద్ర హోదా రావడంతో పాటు కలెక్టర్ కార్యాలయం, ఎస్పీ కార్యాలయం తదితర ప్రభుత్వ కార్యాలయాల ఏర్పాటు జరిగిందని గుర్తుచేశారు. పట్టణంలో రహదారులు, స్ట్రీట్ లైట్లు, మౌలిక వసతుల అభివృద్ధికి కూడా ప్రాధాన్యం ఇచ్చినట్లు తెలిపారు.కామారెడ్డి జిల్లా కేంద్రంగా అభివృద్ధి చెందేందుకు బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన చర్యలు కీలకంగా నిలిచాయని అన్నారు. అప్పట్లో చేపట్టిన అభివృద్ధి పనులు ప్రజల కళ్లముందే ఉన్నాయని, వాటిని రాజకీయ విమర్శలతో చెరిపివేయడం సాధ్యం కాదని పేర్కొన్నారు.సమస్యలకు పరిష్కారం చూపాలి కామారెడ్డి పట్టణంలో వర్షాల సమయంలో నీటి ప్రవాహం, దెబ్బతిన్న డివైడర్లు, ఇతర మౌలిక వసతుల సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని బీఆర్ఎస్ నాయకులు అన్నారు. ప్రజా సమస్యలపై ప్రతిపక్షం ప్రశ్నిస్తే రాజకీయ విమర్శలతో సమాధానం ఇవ్వకుండా సమస్యలకు పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు.కేవలం మీడియా సమావేశాలు నిర్వహించి ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకోవడం వల్ల ప్రజలకు ఎలాంటి ప్రయోజనం ఉండదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కామారెడ్డికి ఇప్పటివరకు చేసిన



అభివృద్ధి ఏమిటో ప్రజల ముందుంచాలని సవాల్ విసిరారు."విమర్శలకు సమాధానం విమర్శలు కాదు.. అభివృద్ధి. ప్రజలకు అవసరమైన పనులు చేసి చూపించండి. అప్పుడు ప్రజలే ఎవరు అభివృద్ధి చేశారో నిర్ణయిస్తారు" అని బీఆర్ఎస్ నాయకులు పేర్కొన్నారు.ఇకనైనా కాంగ్రెస్ నాయకులు వ్యక్తిగత, రాజకీయ విమర్శలకు స్వస్తి పలికి కామారెడ్డి అభివృద్ధికి సహకరించాలని కోరారు. ప్రజా సమస్యలను పక్కనపెట్టి పరస్పర విమర్శలకు దిగడం వల్ల ఎలాంటి ప్రయోజనం ఉండదని, పట్టణ అభివృద్ధి కోసం అధికార, ప్రతిపక్ష పార్టీలు కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందని సూచించారు. ఈ కార్యక్రమంలో కాసర్ల గోదావరి స్వామి, అరికెల ప్రభాకర్ యాదవ్, చెలిమెల భాను ప్రసాద్, కుంభాల రవి యాదవ్, మిర్జా ఆఫీజ్ బెగ్, లోలం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.
2

# తెలంగాణ ఉద్యమకారుడి కుటుంబాన్ని పరామర్శించిన నాగుర్ల

**- తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు**




ప్రజాదివాస్
తెలంగాణ ఉద్యమకారుడు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు మానగాని రాజు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో నీరుకుళ్ళలోని తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు.ఆయన కుటుంబాన్ని పరామర్శించారు.శనివారం నీరుకుళ్ళ లోని రాజు నివాసానికి వెళ్లిన నాగుర్ల.. కుటుంబ సభ్యులను ఓదార్చి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ సందర్భంగా నాగుర్ల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమంలో కీలకంగా పనిచేసిన ఉద్యమకారుల కుటుంబాలకు ఎల్లప్పుడూ అండగా ఉంటానన్నారు.ఉద్యమకారులను, వారి కుటుంబాలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని,ఎలాంటి అవసరం వచ్చినా అండగా నిలుస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా ప్రధాన కార్యదర్శి ఇరుసడ్ల సదానందం,మండల అధ్యక్షుడు ఎండీ బాబుమియా (చిరు), నీరుకుళ్ళ గ్రామ బీఆర్ఎస్ అధ్యక్షుడు వంగేటి వేణు, ఉద్యమకారుల అధ్యక్షుడు పసుల లక్ష్మీనారాయణ,మండల ప్రధాన కార్యదర్శి దొంక దువ్వ రాజన్న,పెంచికల పేటకు చెందిన ఉద్యమకారుడు, మాజీ సర్పంచ్ చిట్టే రవి,ఆత్మకూరు గ్రామ పార్టీ అధ్యక్షుడు భాషబోయిన సాగర్, కిన్నెర రాజేందర్,ఉడుత శశికుమార్,బిల్లా రణవీర్ భాస్కర్,వీరేశం తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి వార్డుకు రూ.6 లక్షల అభివృద్ధి నిధులు..

**- కామారెడ్డి పురపాలక సంఘ అత్యవసర కౌన్సిల్ సమావేశంలో ఏకగ్రీవ ఆమోదం**

**- పట్టణ అభివృద్ధి, ప్రజా సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వాలి: అదనపు స్థానిక సంస్థల కలెక్టర్ ఎన్.వై. గిరి**

ప్రజాదివాస్
కామారెడ్డి పట్టణ అభివృద్ధి, ప్రజా సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ పురపాలక సంఘ పరిధిలో అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయాలని అదనపు స్థానిక సంస్థల కలెక్టర్ ఎన్.వై. గిరి సూచించారు. పట్టణంలోని ప్రతి వార్డులో ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను గుర్తించి, ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి పనులు చేపట్టాలని ఆయన అధికారులను ఆదేశించారు.శనివారం కామారెడ్డి పురపాలక సంఘ సమావేశ మందిరంలో ఆగస్టు నెలకు సంబంధించిన అత్యవసర కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. పురపాలక సంఘ చైర్‌పర్సన్ ఇప్ప ఉమారాణి, వైస్ చైర్మన్ కాసర్ల గోదావరి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మొత్తం 9 ఎజెండా అంశాలను కౌన్సిల్ సభ్యుల ముందుంచి చర్చించారు. ఎజెండాలోని అన్ని అంశాలకు కౌన్సిల్ సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు.ప్రతి వార్డుకు రూ.6 లక్షలు అత్యవసర సమావేశంలో భాగంగా కామారెడ్డి పురపాలక సంఘంలోని ప్రతి వార్డుకు రూ.6 లక్షల చొప్పున అభివృద్ధి నిధులు కేటాయించే ప్రతిపాదనను కౌన్సిల్ ముందుంచారు. ఆయా వార్డుల్లో ప్రజలకు అవసరమైన అభివృద్ధి పనులను చేపట్టేందుకు ఉద్దేశించిన ఈ ప్రతిపాదనకు కౌన్సిల్ సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. దీంతో ప్రతి వార్డులో స్థానిక అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు చేపట్టేందుకు మార్గం సుగమమైంది.ప్రణాళికాబద్ధంగా పనులు చేపట్టాలి ఈ సందర్భంగా అదనపు స్థానిక సంస్థల కలెక్టర్ ఎన్.వై. గిరి మాట్లాడుతూ పట్టణ ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించేందుకు అభివృద్ధి పనులను ప్రణాళికాబద్ధంగా చేపట్టాలని అన్నారు. వార్డుల



వారీగా ప్రజల అవసరాలను గుర్తించి, అత్యవసరమైన పనులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని, నిర్ణీత గడువులోగా పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో పురపాలక సంఘ కమిషనర్, కౌన్సిల్ సభ్యులు, కో-ఆప్షన్ సభ్యులు, డిప్యూటీ ఇంజనీర్, టౌన్ ప్లానింగ్ అధికారి, మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్‌తో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# స్విమ్మింగ్ పూల్‌ను ప్రారంభించిన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య



ప్రజాదివాస్
బాలసముద్రంలోని జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ డీఎస్ఏ ఆధ్వర్యంలో రూ.40 లక్షల వ్యయంతో నిర్మించిన నూతన స్విమ్మింగ్ పూల్‌ను వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ,క్రీడా రంగ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. యువతలో క్రీడా నైపుణ్యాలను పెంపొందించేందుకు మౌలిక వసతుల అభివృద్ధి ఎంతో అవసరమని తెలిపారు. స్విమ్మింగ్ వంటి క్రీడలను ప్రోత్సహించడం ద్వారా యువతలో శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం పెరుగుతాయని పేర్కొన్నారు.జిల్లాలోని క్రీడాకారులకు మెరుగైన సౌకర్యాలు అందించేందుకు అవసరమైన సహకారం అందిస్తామని ఎంపీ తెలిపారు. ఈ స్విమ్మింగ్ పూల్‌ను క్రీడాకారులు, యువత సద్వినియోగం చేసుకుని రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్, జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ అధికారులు, ప్రజాప్రతినిధులు, క్రీడాకారులు, కోచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

# ఇనుగాల ట్రస్ట్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

**-హన్మకొండ జిల్లా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఇనుగాల వెంకట్రాంరెడ్డి**

ప్రజాదివాస్
మానవతా సేవే లక్ష్యంగా ఇనుగాల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.భారతీయ రెడ్‌క్రాస్ సొసైటీ, హనుమకొండ సహకారంతో ఈ రక్తదాన శిబిరాన్ని నిర్వహించనున్నారు.ఇనుగాల చారిటబుల్ ట్రస్ట్ సేవా కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తున్న ఇనుగాల వెంకట్రాంరెడ్డి ఈ కార్యక్రమానికి ప్రధాన ఆకర్షణగా నిలుస్తున్నారు.సమాజంలో రక్తదానం పట్ల అవగాహన పెంచడమే ఈ శిబిరం ప్రధాన ఉద్దేశ్యంగా నిర్వాహకులు పేర్కొన్నారు.అత్యవసర సమయాల్లో రక్తం అందుబాటులో ఉండేలా స్వచ్ఛంద రక్తదాతలను ప్రోత్సహించడంపై దృష్టి సారించారు.సేవా భావంతో ముందుకు వచ్చే ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని పిలుపునిస్తున్నారు.ఇనుగాల చారిటబుల్ ట్రస్ట్




గత 14 సంవత్సరాలుగా వివిధ సామాజిక సేవా కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు పోస్టర్‌లో పేర్కొన్నారు.విద్య, వైద్యం, సామాజిక సేవ వంటి రంగాల్లో ప్రజలకు అండగా నిలవాలనే లక్ష్యంతో ట్రస్ట్ పనిచేస్తున్నట్లు తెలిపారు.ఇనుగాల వెంకట్రాంరెడ్డి ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలకు మరింత విస్తృత రూపం కల్పిస్తున్నారని నిర్వాహకులు తెలిపారు.యువతతో పాటు అన్ని వర్గాల ప్రజలు రక్తదానంపై అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు.ఒకరి రక్తదానం మరొకరి ప్రాణాలను కాపాడే గొప్ప మానవతా సేవ అని నిర్వాహకులు పేర్కొన్నారు.సెప్టెంబర్ 6, 2026న ఈ రక్తదాన శిబిరాన్ని నిర్వహించనున్నట్లు ప్రకటించారు.హనుమకొండలోని రెడ్‌క్రాస్ బిల్డింగ్, సుబేదారి సిగ్నల్ వద్ద కార్యక్రమం జరగనుంది.రక్తదానం చేయగల ఆరోగ్యవంతమైన స్వచ్ఛంద దాతలు పెద్ద సంఖ్యలో తరలిరావాలని కోరారు.ఇనుగాల ట్రస్ట్ చేపడుతున్న ఈ కార్యక్రమం ద్వారా సేవా స్ఫూర్తిని ప్రజల్లో మరింత పెంపొందించవచ్చని నిర్వాహకులు ఆశాభావం వ్యక్తం చేశారు.ప్రజల సహకారంతో రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయాలని ఇనుగాల వెంకట్రాంరెడ్డి కోరారు.సామాజిక బాధ్యతతో ప్రతి ఒక్కరూ ముందుకు వచ్చి రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు.రెడ్‌క్రాస్ సంస్థ సహకారంతో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం ప్రజలకు ఉపయోగకరంగా నిలవనుంది.ఇనుగాల వెంకట్రాంరెడ్డి నాయకత్వంలో ఇనుగాల చారిటబుల్ ట్రస్ట్ చేస్తున్న సేవా కార్యక్రమాలకు ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తోంది.మానవతా విలువలను చాటుతూ నిర్వహిస్తున్న ఈ రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని నిర్వాహకులు పేర్కొన్నారు.

# అశ్వారావుపేటలో ఆధార్ పార్టీ జిల్లా స్థాయి సమావేశం

ప్రజాదివాస్
01.09.2026.
మంగళవారం అశ్వరావుపేట ఆధార్ పార్టీ. జిల్లా స్థాయి సమావేశం కలదు.
ముఖ్యఅతిథిగా డాక్టర్ ఇ ఎస్ ఆర్ ఆధార్ పార్టీ అధ్యక్షులు సుప్రీంకోర్టు న్యాయవాది కార్యకర్తలు అభిమానులు వివిధ కుల సంఘ నాయకులు హాజరు కాగలరు. ఇట్లు వూకే .ముత్తయ్య దొర .
సెల్.7702268188



ప్రజా దివాన్ తెలుగు దినపత్రిక



# ఫీజు బకాయి బీజేపీ లడాయి

**బీజేపీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇంచార్జీ డా. పెసరు విజయచందర్ రెడ్డి**

ప్రజాదివాన్

హనుమకొండ ఏకశిలా పార్క్ వద్ద బీజేవైఎం అధ్యక్షులు పున్నం వేణు ఆధ్వర్యంలో, హనుమకొండ జిల్లా అధ్యక్షులు



కొలను సంతోష్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన "ఫీజు బకాయి -- బీజేపీ లడాయి" నిరసన దీక్షా కార్యక్రమంలో బీజేపీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇంచార్జీ డాక్టర్ పెసరు విజయచందర్ రెడ్డి పాల్గొన్నారు.రూ.15,000 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను నిలిపివేయడంతో కాలేజీల యాజమాన్యాలు విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వకపోవడంతో, అనేక మంది విద్యార్థులు ఉద్యోగ అవకాశాలను కోల్పోతున్నారు.విద్యార్థుల భవిష్యత్తును ప్రశ్నార్థకం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని తీవ్రంగా వ్యతిరేకిస్తూ, పెండింగ్‌లో ఉన్న ఫీజు బకాయిలను వెంటనే విడుదల చేయాలని బీజేపీ డిమాండ్ చేసింది.

# మేజర్ ధ్యాన్‌చంద్ స్ఫూర్తితో క్రీడలను ప్రోత్సహించాలి..

**- ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణంలో క్రీడల పాత్ర కీలకం అదనపు కలెక్టర్ విక్టర్**

ప్రజాదివాన్

మేజర్ ధ్యాన్‌చంద్ జయంతిని పురస్కరించుకొని జాతీయ క్రీడా దినోత్సవాన్ని శనివారం దోమకొండ కోటలో జిల్లా యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. దోమకొండ విలేజ్ డెవలప్‌మెంట్ కమిటీ సహకారంతో నిర్వహించిన ఈ కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) విక్టర్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఎన్.వై. గిరి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ విక్టర్ మాట్లాడుతూ.. మేజర్ ధ్యాన్‌చంద్ దేశానికి అందించిన క్రీడా సేవలు, ఆయన సాధించిన విజయాలు నేటి యువతకు ఎంతో స్ఫూర్తిదాయకమని అన్నారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ చురుకుగా పాల్గొనాలని సూచించారు. క్రీడలు శారీరక దృఢత్వాన్ని పెంపొందించడంతో పాటు



మానసిక ఉల్లాసం, క్రమశిక్షణ, పట్టుదల, ఆత్మవిశ్వాసాన్ని పెంచుతాయని పేర్కొన్నారు.యువతలో దాగి ఉన్న క్రీడా ప్రతిభను గుర్తించి ప్రోత్సహించేందుకు ప్రభుత్వం క్రీడా కార్యక్రమాలకు అధిక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులు, యువత తమలోని ప్రతిభను గుర్తించి జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ ప్రతిరోజూ కొంత సమయాన్ని క్రీడలకు కేటాయించి ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని సూచించారు.అనంతరం మేజర్ ధ్యాన్‌చంద్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులు, యువతీ యువకులకు వివిధ క్రీడా పోటీలు నిర్వహించారు. పోటీల్లో ప్రతిభ కనబరిచి విజయం సాధించిన క్రీడాకారులకు బహుమతులు అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో దోమకొండ ట్రస్ట్ ప్రతినిధి కామినేని అనిల్, జిల్లా యువజన, క్రీడల అధికారి రంగ వెంకటేశ్వర్ గౌడ్, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి, దోమకొండ కోట మేనేజర్ బాబ్జీ, ఎస్‌జీఎఫ్ కార్యదర్శి శ్రీధర్, వ్యాయామ ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు, యువతీ యువకులు, క్రీడాభిమానులు, తాజా మాజీ ఎంపీటీసీ కొరివి నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రాలకు ఉచిత విద్యుత్ వెలుగులు : ఎన్ పి డి సి ఎల్ సూపరింటెండెంటింగ్ ఇంజనీర్ బి. సుదర్శనం

ప్రజాదివాన్




చిన్నారుల భవిష్యత్తుకు మెరుగైన వసతులు కల్పించడమే లక్ష్యంగా అంగన్వాడి కేంద్రాలకు ఉచిత విద్యుత్ కనెక్షన్లు అందిస్తున్నట్లు జగిత్యాల సర్కిల్ ఎన్‌పీడీసీఎల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ బి. సుదర్శనం తెలిపారు. సర్కిల్ పరిధిలోని 390 అంగన్వాడి కేంద్రాలకు ఇప్పటికే ఉచిత విద్యుత్ కనెక్షన్లు అందించినట్లు వెల్లడించారు. దీంతో కేంద్రాల్లో ఫ్యాన్లు, లైట్లు, తాగునీటి మోటార్లు, ఇతర విద్యుత్ పరికరాలను వినియోగించుకునే అవకాశం ఏర్పడిందన్నారు.విద్యుత్ సౌకర్యంతో చిన్నారులకు సౌకర్యవంతమైన విద్యా వాతావరణం ఏర్పడటంతో పాటు, ప్రీ-స్కూల్ కార్యకలాపాలు, పోషకాహార పంపిణీ, ఆరోగ్య, పరిశుభ్రత కార్యక్రమాల నిర్వహణ మరింత సులభతరం అవుతుందని పేర్కొన్నారు. ప్రతి అంగన్వాడి కేంద్రం విద్యుత్ వెలుగులతో కళకళలాడేలా అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని ఎస్ఈ తెలిపారు.

# పాల్వంచలో కమ్యూనిటీ పోలీసింగ్ కార్యక్రమం..

**- సైబర్ నేరాలు, డ్రగ్స్, రోడ్డు భద్రతపై ప్రజలకు అవగాహన**

ప్రజాదివాన్

కామారెడ్డి జిల్లా ఎస్పీ యం రాజేష్ చంద్ర, ఐపీఎస్ ఆదేశాల మేరకు, కామారెడ్డి డీఎస్పీ మధుసూదన్ ఆధ్వర్యంలో మాచారెడ్డి పోలీస్ స్టేషన్ పరిధిలోని పాల్వంచ గ్రామంలో కమ్యూనిటీ పోలీసింగ్ అవగాహన కార్యక్రమం శనివారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు గ్రామ ప్రజలకు సైబర్ నేరాల నివారణ, రోడ్డు భద్రత--ట్రాఫిక్ నిబంధనలు, మాదకద్రవ్యాల దుష్ప్రభావాలు, మహిళల భద్రత, నేరాల నివారణ తదితర అంశాలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా డీఎస్పీ మధుసూదన్ మాట్లాడుతూ, సైబర్ నేరగాళ్ల మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గుర్తుతెలియని వ్యక్తులు పంపించే ఏపీకే ఫైళ్లు లేదా యాప్‌లను ఎట్టి పరిస్థితుల్లోనూ ఓపెన్ లేదా ఇన్‌స్టాల్ చేయవద్దని తెలిపారు. వ్యక్తిగత బ్యాంకింగ్ వివరాలు, ఓటీపీ లు, పాస్‌వర్డ్‌లు, పిన్ లు ఎవరికీ వెల్లడించవద్దని, బ్యాంకు అధికారులు లేదా పోలీసు అధికారులు ఓటీపీ లు అడగరని స్పష్టం చేశారు.సైబర్ మోసానికి గురైన వెంటనే ఆలస్యం చేయకుండా 1930 టోల్‌ఫ్రీ నంబర్‌కు సమాచారం ఇవ్వాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో 112కు కాల్ చేయాలని తెలిపారు.రోడ్డు ప్రమాదాల నివారణలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి, ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, వాటి వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించారు. మహిళలు, బాలికల భద్రతకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు."అప్రమత్తతే సైబర్ నేరాలకు తొలి రక్షణ.. బాధ్యతాయుతమైన ప్రయాణమే సురక్షిత సమాజానికి బాట.కార్యక్రమంలో రూరల్ సీఐ శ్రీధర్ గౌడ్, మాచారెడ్డి ఎస్ఐ విజయ్, సైబర్ క్రైమ్ ఎస్ఐ






నరేష్, ట్రాఫిక్ ఇన్‌చార్జ్ ఆర్ఎస్ఐ చంద్రశేఖర్, షీ టీమ్ ఇన్‌చార్జ్ సౌజన్య, పోలీస్ కళాబృందం సభ్యులు, మాచారెడ్డి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. పాల్వంచ గ్రామ సర్పంచ్ శేఖర్, ఉప సర్పంచ్ సత్యం, ప్రజా ప్రతినిధులు, మహిళలు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. 6

# ఘనంగా కాంగ్రెస్ పార్టీ నాయకుడు మెరుగు నరేష్ గౌడ్ జన్మదిన వేడుకలు

ప్రజాదివాన్

జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గ సీనియర్ కాంగ్రెస్ నాయకులు, వెల్గటూర్ భక్తాంజనేయ ఆలయ కమిటీ చైర్మన్, సామాజిక కార్యకర్త మెరుగు నరేష్ గౌడ్ జన్మదిన వేడుకలు పార్టీలకతీతంగా శనివారం ఘనంగా జరిగాయి. మండలంలోని వివిధ పార్టీల నాయకులు , ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు ,



అభిమానులు సోషల్ మీడియా ద్వారా , ఫ్లెక్సీల ద్వారా , ప్రత్యక్షంగా పరోక్షంగా మెరుగు నరేష్ గౌడ్ కి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు యువత అందరూ కలిసి మండల కేంద్రంలోని పాత గ్రామ పంచాయతీ వద్ద రక్త దాన శిబిరాన్ని నిర్వహించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ రక్తదాన శిబిరంలో పెద్ద ఎత్తున యువత , ప్రజా ప్రతినిధులు, పలు సంఘాల నాయకులు సైతం కలిసి తమ రక్తం ను దానం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బండమీది కవిత గోపి లు, మండల వైద్యాధికారి తేజశ్రీ లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రక్తదానం మంచి కార్యక్రమం అని , పలు వేడుకలలో ఇలా రక్తదానం చేయడం హర్షణీయమని ఇది ఎంతో మంది పేషెంట్ల కు అండగా నిలుస్తుందని సర్పంచ్ బండమీది కవిత గోపి లు తెలిపారు. జన్మదినాల వేల ఇలాంటి బ్లడ్ డొనేషన్ క్యాంప్ లు పలువురికి ప్రాణదాతలు గా నిలుస్తాయని వైద్యాధికారి తేజశ్రీ పేర్కొన్నారు. అనంతరం రక్తదానాలు చేసిన వారికి సర్టిఫికేషన్ లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున్న అభిమానులు , నాయకులు, స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను వేగవంతం చేయాలి..

**- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి**

ప్రజాదివాన్

ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ ఐ ఆర్) ప్రక్రియను వేగవంతం చేసి, నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అధికారులను ఆదేశించారు. శనివారం హైదరాబాద్ నుంచి ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, జిల్లా ఎన్నికల అధికారులు, ఈఆర్ఓలు, ఏఈఆర్ఓలతో నోటీసుల జారీ, విచారణలు, పరిష్కార చర్యలపై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ నోటీసుల పంపిణీ ప్రక్రియను వేగవంతం చేయాలని, ఫిర్యాదులు, అభ్యంతరాలపై నిర్దిష్ట గడువులో విచారణ చేపట్టాలని సూచించారు. సంబంధిత రికార్డులు, పత్రాల పరిశీలనను త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు. పెండింగ్‌లో ఉన్న అన్ని నోటీసులను సంబంధిత వ్యక్తులకు తప్పనిసరిగా అందజేయాలని, నోటీసులు అందిన రోజు నుంచి ఏడు రోజుల గడువు పూర్తయిన అనంతరం విచారణ చేపట్టాలని స్పష్టం చేశారు.అనామలీస్, నో మ్యాపింగ్ జాబితాలను గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ఏజెంట్లకు అందుబాటులో ఉంచాలని సూచించారు. క్లెయిమ్స్, అభ్యంతరాల సమయంలో సంబంధిత వ్యక్తులు సమర్పించాల్సిన పత్రాలు, ఆధారాలపై ప్రజలకు స్పష్టమైన అవగాహన కల్పించేలా విస్తృత ప్రచారం నిర్వహించాలని తెలిపారు.క్లెయిమ్స్, అభ్యంతరాల ప్రస్తుత స్థితిని




రోజువారీగా నోటీస్ బోర్డుపై నవీకరించాలని, మొత్తం ప్రక్రియలో పారదర్శకత, జవాబుదారీతనం పాటించాలని ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పరిష్కార ప్రక్రియను సజావుగా నిర్వహించాలని సూచించారు. ప్రక్రియ కోసం నియమించిన ఏఈఆర్ఓలకు అవసరమైన శిక్షణ అందించడంతో పాటు, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించి సవరణ ప్రక్రియను వేగవంతం చేయాలని తెలిపారు. 1.84 లక్షలకుపైగా నోటీసులు జనరేట్ జిల్లా కలెక్టర్ ప్రతిమ సింగ్ మాట్లాడుతూ కామారెడ్డి జిల్లాలో అనామలీస్, నో మ్యాపింగ్ ఓటర్లకు సంబంధించి 1,84,742 నోటీసులు జనరేట్ చేయగా, ఇప్పటివరకు 36,664 నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు. ఇందులో 2,102 నోటీసులపై హియరింగ్ ప్రక్రియ పూర్తయిందని వెల్లడించారు.భారత ఎన్నికల సంఘం నిబంధనలకు అనుగుణంగా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను నిర్వహిస్తూ, నిర్దేశిత గడువులోగా పూర్తి చేసేలా అవసరమైన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ ప్రతిమ సింగ్ తెలిపారు.వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా అదనపు కలెక్టర్ విక్టర్, శిక్షణ డిప్యూటీ కలెక్టర్ రవితేజ, కామారెడ్డి తహసీల్దార్ హిమబిందు, సూపరింటెండెంట్ రాజేశ్వర్, ఎన్నికల సిబ్బంది, సంబంధిత అధికారులు పాల్గొన్నారు. 5

# అశ్వారావుపేట మండలంలో విస్తృతంగా పర్యటించిన తాటి

ప్రజాదివాస్

పరామర్శలు.. నివాళులు.. ఆర్థిక సాయం.. యువతకు వాలీబాల్‌ల పంపిణీ

అశ్వారావుపేట: మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు అశ్వారావుపేట మండలంలో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా పలు గ్రామాల్లో పర్యటించి ఇటీవల మృతి చెందిన కుటుంబాలను పరామర్శించారు. అనారోగ్యంతో బాధపడుతున్న వారిని కలిసి వారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. కష్టాల్లో ఉన్న పలువురికి ఆర్థిక సాయం అందజేసి అండగా నిలిచారు. అలాగే కేశప్పగూడెం గ్రామంలోని యువతకు వాలీబాల్‌లను పంపిణీ చేశారు.అశ్వారావుపేట మండలం కేశప్పగూడెం గ్రామానికి చెందిన మల్లం నాగరాజు ఈ నెల 16న రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో ఆయన కుటుంబాన్ని తాటి వెంకటేశ్వర్లు పరామర్శించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ సందర్భంగా కుటుంబానికి అండగా నిలుస్తూ ఆర్థిక సాయం అందజేశారు.అనంతరం కేశప్పగూడెం గ్రామంలోని యువకులకు వాలీబాల్‌లను పంపిణీ చేశారు. యువత క్రీడల్లో రాణించాలని

ఆకాంక్షించారు.మామిళ్లవారిగూడెం గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ లేటు శింగలదేవి పెద్దసత్యనారాయణ సతీమణి వెంకటరమణ ని తాటి వెంకటేశ్వర్లు పరామర్శించారు. ఆమె ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.నారాయణపురం గ్రామంలో టీఆర్ఎస్ నాయకులు పులగడప చిలగారావు ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురైన విషయం తెలుసుకున్న తాటి వెంకటేశ్వర్లు. ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.అదే గ్రామానికి చెందిన నులకని శ్రీనివాసరావు మాతృమూర్తి



ఇటీవల మృతి చెందడంతో ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు.డబ్బాతోగు గ్రామంలో ఇటీవల మృతి చెందిన సోడియం వీరభద్రం గారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలిపారు.గుమ్మడవల్లి గ్రామంలో షేక్ నాసర్ వాలి సతీమణి ఇటీవల కంటి శస్త్రచికిత్స చేయించుకుని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలుసుకున్న తాటి వెంకటేశ్వర్లు ఆమెను పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.ఈ పర్యటనలో తాటి వెంకటేశ్వర్లు ప్రజలతో మమేకమై వారి కష్టసుఖాలను తెలుసుకుంటూ, అవసరమైన సమయంలో అండగా ఉంటామని భరోసా కల్పించారు. పరామర్శలతో పాటు ఆర్థిక సాయం అందిస్తూ, యువతను క్రీడల వైపు ప్రోత్సహిస్తూ తన సేవా కార్యక్రమాలను కొనసాగించారు. ఆయన వెంట స్థానిక బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యువకులు తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో కాసాని చంద్రమోహన్, మాజీ జెడ్పిటిసి అంకత మల్లికార్జున రావు , మాజీ సర్పంచ్ పొట్ట రాజులు , జుజ్జూరపు శ్రీరామ్మూర్తి, గుడవర్తి వెంకటేశ్వరరావు, సత్యవరపు సంపూర్ణ, ఆరేపల్లి గోవింద్, శెట్టిపల్లి రఘురాం. జగన్నాథం , జుజ్జూర్పు రాంబాబు.నార్లపాటి చిన్నబ్బాయి ,



తగరం హరి ,డాక్టర్ ముస్తఫా , కోర్రి రాజులు , కొర్రి సత్యనారాయణ.తాండ్ర యుగేందర్ , బొల్లికొండ చెన్నారావు , పానుగంటి లక్ష్మణరావు , కొనకళ్ళ శ్రీనివాస్ , జుజ్జురి సత్యనారాయణ ,కోర్స ప్రతాప్ , ఉప్పాల రత్నాకర్ , పొన్నం బాబురావు , చిన్న సత్యనారాయణ , యాసం శ్రీను , మోటూరి చిలుకా రావు , కాటూరి రాంబాబు , పుల్లారావు , ఎస్.కె రెహమాన్ , సోమ్లా , లకావత్ వెంకటేష్ , పొట్ట రాము , తాటి వెంకప్ప , తాటి వీరబాబు , నాగమహేశ్వరరావు జక్కుల రాంబాబు ,పార్టీ సర్పంచ్ అభ్యర్థి నారం అనురాధ, వార్డు సభ్యురాలు కనకమ్మ, తోడేం అనురాధ, జక్కుల నాగమణి, అల్లం సీతారాములు, కౌవులూరి నరేష్, కాటూరి నాగు, యాదిరాజు దుర్గారావు, జక్కుల సందీప్, శానంపూడి వెంకన్నబాబు, జక్కుల సుధీర్, పల్లెల వెంకన్న, ఇట్టా సందీప్, కోట సింహాచలం, అల్లం ఎల్లయ్య, మారుతి కృష్ణ, పులగడప దుర్గారావు,మాజీ సర్పంచ్ ప్రసాద్ , వీర్రాజు , సోడే కన్నమ్మ , మాజీ సర్పంచ్ మద్దిని కొండయ్య , సూరిబాబు , సీతా దేవి , పొదిలి మనోహర్ , మాజీ ఎంపిటిసి తిరుపతి రావు , నిర్మల పుల్లారావు. వెంకటేశ్వరరావు. కృష్ణా రెడ్డి , షేక్ అమీర్. దేరంగుల సురేష్ , రవి. తదితరులు, యువకులు, స్థానికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి బిఆర్ఎస్ పార్టీ అండదండ



ప్రజాదివాస్

నరసింహుల పేట మండలం పడమటిగూడెం గ్రామానికి చెందిన హెచ్.రామతార(55) (మాజీ వార్డు మెంబర్) ఇటీవల మరణించడంతో వారి కుటుంబానికి బిఆర్ఎస్ పార్టీ తరపున ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తు, వారి కుటుంబ ఆర్థిక పరిస్థితి దృష్ట్యా వారి కుటుంబ సభ్యులకు 50 కేజీల ల సన్న బియ్యం పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ గ్రామంలో ఇంత వరకు ఎవరికి ఏ ఆపద వచ్చిన పార్టీ తరఫున ఎల్లప్పుడు అందుబాటులో ఉన్నామని,ఇక ముందు కూడా అండగా ఉంటామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ ఎంపీటీసీ పాతూరి రమేష్ రెడ్డి , బిఆర్ఎస్ మండల యూత్ ప్రధాన కార్యదర్శి మరియు పడమటిగూడెం గ్రామ పంచాయతీ వార్డు మెంబర్ మంచాల శ్రీశైలం యాదవ్, 3వ వార్డు మెంబర్ నాగిరెడ్డి సునీల్ రెడ్డి ,గ్రామ పార్టీ మాజీ అధ్యక్షులు దారం వేదయ్య ,చిమ్ముల వెంకట్ రెడ్డి , బిఆర్ఎస్ సీనియర్ నాయకులు పాతూరి వెంకట్ రెడ్డి, కుంభాల లింగయ్య, చిదిమిల్ల యుగేందర్, హెచ్ సైదులు,అలువాల యాకన్న,నాయిని ఉపేందర్, గ్రామ పెద్దలు చిర్ర యాకయ్య, ఎరనాగి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## మతసామరస్యానికి ప్రతీకగా అన్నచెల్లెళ్ల అనురాగాన్ని చాటే పవిత్ర పర్వదినం రాఖీ పండుగ

– డి.సి.ఎం.ఎస్ మాజీ ఛైర్మన్ కొత్వాల

ప్రజాదివాస్



కొత్వాలకు రాఖీ కట్టి మతసామరస్యాన్ని, సోదరబంధాన్ని చాటిన ముస్లిం యువతి సయ్యద్ జాకీరా.

మతసామరస్యానికి ప్రతీకగా, అన్నచెల్లెళ్ల అనురాగాన్ని చాటే పవిత్ర పర్వదినం రాఖీ పండుగ అని డి.సి.ఎం.ఎస్ మాజీ ఛైర్మన్, రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, పాల్వంచ సొసైటీ అధ్య క్షులు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. పాతపాల్వంచ లోని కొత్వాల నివాసంలో శుక్రవారం రాత్రి రాఖీ పౌర్ణమి సందర్భంగా పాల్వంచ పట్టణం మెయిన్ మార్కెట్ చెందిన ముస్లిం యువతి సయ్యద్ జాకీరాకొత్వాలకు రాఖీ కట్టి అన్నచెల్లెళ్ల అనుబంధానికి కులమతాలు అడ్డురావని నిరూపించారు. ఈ సందర్భంగా కొత్వాల, సతీమణి 46వ డివిజన్ కార్పొరేటర్ కొత్వాల విమలాదేవి మాట్లాడుతూ అన్నచెల్లెళ్ల అనురాగానికి ప్రతీకగా జీవితాంతం నిలవాలని జరుపుకునే పండుగే రాఖీ పండుగ అని అన్నారు. సోదరీమణులకు నిత్యం రక్షణగా నిలిచే సోదరులకు రాఖీ కట్టి మహిళలు పండుగలా వేడుకలు జరుపుకుంటారని కొత్వాల అన్నారు.

ఈ కార్యక్రమంలో కొత్తగూడెం కార్పొరేషన్ 46 డివిజన్ కార్పొరేటర్ కొత్వాల విమలాదేవి, తదితరులు పాల్గొన్నారు.

# 'జెన్‌జీ' తరాన్ని అగాధంలోకి నెట్టిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు

"ఆబాద్" పార్టీ అద్యక్షుడు హాస్సన్ షేక్

ప్రజాదివాస్

'జెన్‌జీ' యువత సంక్షోభంపై ప్రభుత్వ అసమర్థతను ' ఆబాద్' పార్టీ అద్యక్షుడు హస్సన్ షేక్ ప్రశ్నించారు దేశానికి, రాష్ట్రానికి పట్టుగొమ్మలు కావాల్సిన నేటి యువతరం (జెన్‌జీ ) తీవ్ర అనిశ్చితి, నిరాశానిస్పృహల్లో కూరుకుపోయిందని వారి కలలను సమాధి చేస్తూ నిరుద్యోగం కరాళ నృత్యశీ చేస్తుందని ఆయన ఆవేదన వ్యక్తశీ చేశారు. నవ సమాజ నిర్మాణానికి చోదకశక్తిగా నిలవాల్సిన యువత, ఉద్యోగాలు లేక, సరైన ఆర్థిక స్థిరత్వం దక్కక జీవితంలో మొదటి అడుగే వేయలేక తల్లడిల్లుతోంది. పాలకుల అసమర్థ ఆర్థిక విధానాలు, నిరుద్యోగ నిర్మూలనపై చిత్తశుద్ధి లేని వైఖరి వల్ల ఈ తరం తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. డిగ్రీలు, పీజీలు చేతుల్లో పట్టుకుని ఏళ్ల తరబడి ఉద్యోగాల కోసం ఎదురుచూడటం తప్ప యువతకు భవిష్యత్తుపై భరోసా కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయి. ఏఐ విప్లవం ముంచుకొస్తున్నా మేల్కొనని యంత్రాంగం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అత్యాధునిక సాంకేతిక మార్పులతో ప్రపంచవ్యాప్తంగా ఉద్యోగ ముఖచిత్రం మారిపోతోంది. 46 శాతానికి పైగా జెన్‌జీ యువత తమ ఉద్యోగ భద్రతపై తీవ్ర ఆందోళన చెందుతున్నారని ఒక నివేదిక తెలుపుతుంది. సాంకేతిక మార్పులకు




అనుగుణంగా విద్యా వ్యవస్థను తీర్చిదిద్దడంలో, నిరుద్యోగ యువతకు నైపుణ్యాభివృద్ధి శిక్షణలు ఇవ్వడంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఘోరంగా విఫలమయ్యాయి. బడ్జెట్‌లో యువజన సంక్షేమానికి కేటాయింపులు నామమాత్రంగా మార్చి, కొత్త ఉద్యోగాల కల్పన దేవుడెరుగు, ఉన్న ఉద్యోగాలకే రక్షణ లేని పరిస్థితులను సృష్టించారు. 72 శాతం యువత తల్లిదండ్రులపైనే భారం మోపితే అది ప్రగథా నేడు 72 శాతానికి పైగా "జెన్‌జీ" యువత చదువు పూర్తయిన తర్వాత కూడా సొంత కాళ్లపై నిలబడలేక తల్లిదండ్రుల సంపాదన మీదే ఆధారపడాల్సి వస్తోందంటే అది పాలకుల వైఫల్యం కాదా నిరుద్యోగం మరియు అల్ప వేతనాలు, కార్పొరేట్ సంస్థల దోపిడీకి అడ్డుకట్ట వేయకపోవడంతో అతి తక్కువ జీతాలకు యువతను వెట్టిచాకిరీ చేయిస్తున్నారు.జీవన వ్యయం ఎక్కువై భారమైన బతుకు, విపరీతమైన ద్రవ్యోల్బణం, ఇళ్ల అద్దెలు, నిత్యావసరాల ధరల పెరుగుదల వల్ల యువత రూపాయి కూడా పొదుపు చేసుకోలేకపోతోంది.ఆగిపోతున్న జీవిత మైలురాళ్లు, సొంతిల్లు కొనడం అసాధ్యంగా మారిపోయింది, ఆర్థిక స్తోమత లేక పెళ్లిళ్లు, కుటుంబ బాధ్యతలను వాయిదా వేసుకుంటున్నారు. ఫలితంగా ఈ తరం తీవ్ర మానసిక ఒత్తిడికి, కుంగుబాటుకు గురవుతోంది. ఎన్నికల ప్రచారాలకే పరిమితమైన 'యువగళం'ఎన్నికల సమయంలో యువతను ఆకట్టుకోవడానికి జాబ్ క్యాలెండర్లు, నిరుద్యోగ భృతి, లక్షలాది ఉద్యోగాలంటూ కల్లబొల్లి హామీలిచ్చిన పాలకులు గద్దెనెక్కాక వారిని నిలువునా మోసం చేశారు. ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయకుండా నోటిఫికేషన్లను తొక్కిపెడుతున్నారు. యువతను కేవలం సోషల్ మీడియా ప్రచారాలకు, ఓటు బ్యాంకు రాజకీయాలకు వాడుకోవడం తప్ప వారి భవిష్యత్తు కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేసిన ఒక్క నిర్మాణాత్మక పనైనా ఉందా అని ఆయన ప్రశ్నించారు."జెన్‌జీ" యువతను సంక్షోభం నుంచి గట్టెక్కించాలంటే వెంటనే ప్రభుత్వ ఉద్యోగ ఖాళీలను భర్తీ చేయాలి. ఆధునిక సాంకేతికతకు అనుగుణంగా ఉచిత నైపుణ్య శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేసి, స్వయం ఉపాధికి పూచీకత్తు లేని రాయితీ రుణాలు అందించాలని లేనిపక్షంలో విద్యావంతులైన యువతరం తిరగబడి ఈ అసమర్థ పాలకులకు తగిన గుణపాఠం చెప్పడం ఖాయమని "ఆబాద్" పార్టీ అద్యక్షుడు హస్సన్ షేక్ తెలిపారు.

## కాబోయే నూతన వధువును ఆశీర్వదించిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



ప్రజాదివాస్

చందర్లపాడు మండలం ఏటూరు గ్రామంలో బండారు వెంకటేశ్వరరావు కుమార్తె ప్రధానం సందర్భంగా కూటమి నేతలతో కలిసి కాబోయే నూతన వధువు నాగలక్ష్మి వారి కుటుంబ సభ్యులతో కలసి అక్షింతలు వేసి ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

# పేకాట స్థావరంపై అశ్వరావుపేట మరియు టాస్క్ ఫోర్స్ పోలీసుల సంయుక్త దాడి:

ప్రజాదివాస్

వేదాంతపురం గ్రామ శివారులో గల అటవీ ప్రాంతంలో పేకాట ఆడుతున్న 9 మంది వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి 1,22,310 రూపాయల నగదు, రెండు కార్లు, 16 మోటార్ సైకిల్, 16 సెల్ ఫోన్లు స్వాధీనం...మరి కొంతమంది పరారీ..కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న అశ్వరావుపేట పోలీస్ స్టేషన్ ఎస్ఐ టీ.యయాతి రాజు.

